## పరిశీలనాత్మక శక్తిని పెంచేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం



2లో...


# కరీంనగర్ వార్త



బుధవారం 11, జనవరి 2023

16 పేజీలు




### సెస్ బలోపేతానికి ప్రణాళికలు
# రూపొందించాలి

2లో..

- ఎన్నికల్లో బిజెపి నాయకులు అడ్డగోలుగా డబ్బులు పంచారు
- మంచి చేసిన మనల్నే రైతులు, వినియోగదారులు గెలిపించారు
- అభివృద్ధిలో జిల్లా దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది
- కరీంనగర్ పార్లమెంట్‌పై గులాబి జెండా ఎగురవేయాలి
- బండి సంజయ్ నియోజకవర్గంలో ఒక్క పని చేయలేదు
- చూసింది ట్రైలర్ మాత్రమే... అసలు సినిమా ముందుంది
- రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు
- ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా కృతజ్ఞత సభ

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** సెస్‌లోనే గెలువలేరు... రేపు తెలంగాణ మొత్తంలో జెండా పాతురటా... మొన్న మీరు చూసింది ట్రైలర్ మాత్రమే... అసలు సినిమా ముందుంది..అంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యనించారు. సెస్ ఎన్నికల్లో మంచి విజయాన్ని కట్టబెట్టినందుకు ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాని, సెస్ బలోపేతానికి పక్కా ప్రణాళికలు రూపొందిస్తే ఎన్ని కోట్లయినా ఇస్తానని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. సెస్ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక పంక్షన్ హాల్‌లో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ డిసెంబర్ 24న సెస్ ఎన్నికలు ఉండగా కొంతమంది ఫోన్‌లు చేసి బిజెపి నాయకులు ఎన్నికల్లో అడ్డగోలుగా పైసలు పంచుతున్నారని గుజరాతోళ్ల దోచుకున్న సంపద బండి సంజయ్ ఐదు కోట్ల రూపాయలు తెచ్చిండంట అంటూ చెప్పారని తెలిపారు. మంచి చేసిన వారిని మాత్రమే రైతులు, వినియోగదారులు గెలిపిస్తారని ఖచ్చితంగా మా నాయకులకు చెప్పడం జరిగిందన్నారు.

### 18 నుంచి రెండవ విడత
# కంటి వెలుగు





## మండల స్థాయిలో కొనసాగుతున్న సమావేశాలు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం 18న ప్రారంభం కానుంది. ఈ మేరకు ఒకవైపు ప్రభుత్వం, మరో వైపు వైద్యాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 12లోపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలు, మున్సిపాలిటీ కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి కార్యక్రమ విజయవంతానికి ప్రణాళికలను రూపొందించాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులను సమావేశాలకు ఆహ్వానించి కంటి వెలుగు నిర్వహణపై చర్చిస్తారు.

2లో...

### వ్యూహాత్మకంగా ఆలోచించడం, ఆత్మ విశ్వాసంతో
## విధులు నిర్వహించే వీలు కలుగుతుంది

- డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్

16లో...



### అందత్వ రహిత తెలంగాణకు
# కృషి చేయాలి

- సిఎం కేసీఆర్ లక్ష్యాన్ని నెరవేర్చాలి
- తెలంగాణలో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అందత్వ రహిత తెలంగాణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సిఎం కేసీఆర్ లక్ష్యాన్ని నెరవేర్చాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల కలెక్టరేట్‌లో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో అవగాహన సదస్సు, కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు డా.సంజయ్ కుమార్, విద్యాసాగర్‌రావు, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి, జిల్లా కలెక్టర్ జి.రవి, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు. కంటి వెలుగు విజయవంతానికి అధికారులు,ప్రజాప్రతినిధులకు మంత్రి దిశానిర్దేశం చేసారు.మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసి, నివారించగలిగే అంధత్వ రహిత తెలంగాణను ఆవిష్కరించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యాన్ని సాకారం చేద్దామమని అన్నారు.

2వ పేజీలో...



# సెస్ బలోపేతానికి ప్రణాళికలు రూపొందించాలి

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికల్లో డబ్బులు పంచుతూ వాళ్లే లొల్లి చేస్తారని ఆరోపించారు. తెలంగాణ జిల్లాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా స్ఫూర్తినిచ్చిందని వచ్చే శాసనసభ ఎన్నికల్లో వందలు, వేల కోట్లు ఖర్చు చేసినా మంచి పనిమంతుడు, సమర్థుడు, తెలంగాణ సాధకుడు కెసిఆర్‌ని తిరిగి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సెస్‌ను కాపాడుకుంటూ బలోపేతం చేసుకొని అవసరమయితే జిల్లాలోని 13 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించి మాస్టార్ ప్లాన్ తయారు చేయాలని దీని కోసం ఎన్ని కోట్లయినా కేటాయిస్తానని మంత్రి తెలిపారు. జిల్లాలో కొత్త రిజర్వాయర్లు వచ్చాయని, పరిశ్రమలు, వ్యవసాయ రంగం విస్తరణ, టెక్స్‌టైల్, అపెరల్ పరిశ్రమలు పెరుగుతున్నందున సెస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఆలోచించాలన్నారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ నాలుగు సంవత్సరాలుగా ఒక్కపని చేయలేదని విమర్శించారు. సెస్ ఎన్నికల స్ఫూర్తితో ఈ సారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంపై గులాబి జెండా ఎగురవేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. సెస్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై భూత్‌ల వారిగా పరిశీలించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 13 మండలాలు, రెండు మున్సిపాలిటీలు, 255 గ్రామ పంచాయితీలకు సంబందించి అందరి పనితీరు తన దగ్గర ఉందని తెలిపారు. ఎక్కడైన లోటు పాట్లు ఉంటే సమీక్షిస్తూ బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళుదామని తెలిపారు. అభివృద్ధిలో మన జిల్లా దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. బిజెపి నాయకులకు దమ్ముంటే చాతనయితే మాకంటే మంచి పనులు చేసి తెలంగాణ ప్రజల మనసు గెలుచుకోవాలని సవాల్ చేశారు. బండి సంజయ్ మోడిని దేవుడని జోకుతున్నాడని ఎవరికి దేవుడు...గుజరాత్‌కు దేవుడా...నీకు దేవుడా అంటూ ప్రశ్నించారు. సిలిండర్, పెట్రోల్, డిజిల్ దరలు పెంచినందుకు దేవుడా అని కెటిఆర్ ప్రశ్నించారు. తెలంగాణకు ఒక్క విద్యా సంస్థ ఇవ్వలేదని, డిల్లీలో రైతుల చావుకు కారణమైన మోడి ఎలా దేవుడని ఆరోపించారు. మోడి కంటే ముందు 14 మంది ప్రధానమంత్రులుగా పని చేశారని ఎవరు కూడ చేనేతపై పన్ను వేయలేదన్నారు. కర్నాటక, మహరాష్ట్రల మద్య కొన్ని గ్రామాల కోసం గొడవలు జరుగుతున్నాయని రెండు రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉన్నప్పటికి సమస్య అలాగే ఉండగా రష్యా, ఉక్రెయిన్‌ల మద్య యుద్దాన్ని మోడి ఆపాడంటు ఇక్కడి బిజెపి నాయకులు అంటున్నారని ఎద్దెవా చేశారు. తెలంగాణ నుంచి కేంద్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో 3 లక్షల 68 వేల కోట్లు చెల్లించామని తిరిగి మనకు లక్షా 68 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. మిగతా రెండు





లక్షల కోట్ల తెలంగాణ ప్రజల డబ్బు ఎక్కడకు పోయిందంటూ కెటిఆర్ బిజెపి నాయకులపై విరుచుకుపడ్డారు. తెలంగాణ ప్రజల రక్తం చెమటను బిజెపి పాలితా రాష్ట్రాలను సాదుతున్నాయంటూ ధ్వజమెత్తారు. తాను చెప్పిన లెక్కలు తప్పయితే తన మంత్రి పదవికి రాజీనామ చేస్తానని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. రుజువు చేసే దమ్ము కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి అద్యక్షులు బండి సంజయ్‌కు ఉందా అని ప్రశ్నించారు. ఎంపిగా బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఒక్క పని చేయలేదని ఆరోపించారు. ఈ సారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంపై గులాబి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం దేశంలో అత్యుత్తమ 20 గ్రామ పంచాయితీల్లో 19 తెలంగాణలోనే ఉండడం గర్వకారణమన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అంటున్నారని మోడి కంటే ముందు ఉన్న ప్రధానమంత్రులు 2014 వరకు 56 లక్షల కోట్ల అప్పు చేస్తే ఎనిమిదన్నర సంవత్సరాలలో మోడి 100 లక్షల కోట్ల అప్పులు చేశారని ఎవరు దేశాన్ని అప్పుల పాలు చేశారో ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో చేసిన అప్పులతో 24 గంటల విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, ఇంటింటికి తాగునీరు సరఫరా కోసం పెట్టుబడి పెట్టామన్నారు. కెసిఆర్ చేసిన అప్పంతా ప్రజల ముందుందని వంద లక్షల కోట్లు మోడి ఎవరికి పంచారో, గుజరాతోల్లోకు దోచిపెట్టారో బిజెపి నాయకులు తెలుపాలని డిమాండ్ చేశారు. 12 లక్షల కోట్ల రూపాయలను మోడి కార్పోరేట్ మిత్రులకు మాఫీ చేశారని మంత్రి ఆరోపించారు. వచ్చే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా స్ఫూర్తిగా జైత్రయాత్ర ప్రారంబించాలని కెటిఆర్ అన్నారు. ఈ సభలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, శాసనమండలి సభ్యులు ఎల్ రమణ, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్ ,టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, తెలంగాణ పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాదవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతుబంధు సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.


# రెండవ విడత కంటి వెలుగు నిర్వహణకు చర్యలు

మొదటి పేజీ తరువాయి...

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం 100 రోజుల పాటు కొనసాగించనున్నందున పకడ్బందీ నిర్వహణకు ముందస్తుగా ప్రణాళికను రూపొందించుకుని ముందుకు సాగేందుకే సమావేశాలు నిర్వహిస్తూ సూచనలు, సలహాలు ఇస్తున్నారు. వైద్య సిబ్బంది ఇదే పనిలో నిమగ్నమైంది. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని 2018, ఆగస్టు 15న మెదక్ జిల్లా మలా ౖపూర్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించారు. ఐదు నెలల పాటు ఈ కార్యక్రమం కొనసాగింది. కంటి సమస్యలతో ఎంతో మంది భాదపడుతున్న నేపధ్యంలో తెలంగాణ ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసింది. తిరిగి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టింది. ప్రతి క్యాంపులో ఒక డాక్టర్‌తో పాటు నలుగురు సిబ్బందిని నియమిస్తున్నారు. అవసరమనుకుంటే సిబ్బందిని పెంచనున్నారు. గతంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కళ్లద్దాలను పంపిణీ చేశారు. రెండవ విడతలో కూడా అదే పద్దతిని కొనసాగించనున్నారు. మానవుల శరీరంలో కళ్లు ప్రధానమైన భాగం. కళ్లు బాగుంటేనే ప్రపంచాన్ని చూడగలం. లేని పక్షంలో అంధకారమే. కంటి చూపు మంచిగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఆకుకూరలు ఎక్కువగా తింటే కంటికి ప్రయోజనం కలుగుతుంది. గత కొంత కాలంగా చిన్న వయస్సు వారికి కూడా దృష్టిలోపాలు వస్తున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారం, పౌష్టికాహారం తీసుకోకపోవడమే దృష్టిలోపాలకు కారణంగా చెప్పవచ్చు. అంతే కాకుండా మొబైల్స్, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లను చిన్నా పెద్ద లేకుండా ప్రతి ఒక్కరు విరివిగా వినియోగిస్తున్నారు. గంటల తరబడి వారితో పనిచేస్తున్న కారణంగా దృష్టిలోపాలు వస్తున్నాయని పేర్కొంటున్నారు. ఎంతో మంది పేదలు దృష్టిలోపం ఉన్నప్పటికీ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు చేయించుకోలేక ఆర్థిక పరిస్థితులు అనుకూలించక కాలం వెల్లదీస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం దృష్ట్యా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఈ మేరకు నిధులు కూడా కేటాయించింది. రెండవ విడతలో అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా చేయించనున్నారు. పరీక్షల అనంతరం కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి ఆపరేషన్లు చేయించనున్నారు. పేదలు ఎంతో మంది ఆపరేషన్లు చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. రాష్ట్ర స్థాయిలో మంత్రి హరీష్‌రావు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ రెండవ విడత కార్యక్రమ విజయవంతానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.

# ఘనంగా సెస్ ప్రమాణా స్వీకరం

**- ప్రమాణా స్వీకరమహోత్సవంలో పాల్గొన్న మంత్రి కేటీఆర్**
**- సెస్ చైర్మన్ చిక్కల రామారావు**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** వినియోగదారులకు మేరుగైన నాణ్యమైన సేవలు అందించాలని మంత్రి కేటీఆర్ సెస్ చైర్మన్ చిక్కల రామారావు సూచించారు. మంగళవారం సహకార విద్యుత్ సంస్థ నూతన పాలక వర్గ సభ్యులతో ప్రమాణా స్వీకరత్స వంలో ముఖ్య అతిథిగా మంత్రి కేటీఆర్ హజర్యయరు. మంత్రి కేటీఆర్ సమక్షంలో సెస్ చైర్మన్‌గా చిక్కల రామారావు,డైరెక్టర్‌లు బాధ్యతలు చేపట్టారు.అనంతరం శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలలోని సహకార విద్యుత్ సంస్థ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని అన్నారు.15 డైరెక్టర్ స్ధానాలకు వినియోగదారులు బిఆర్ఎస్‌కు పట్టం కట్టడం జరిగిందన్నారు.వారి మైరుగైన న్యాణమైన సేవాలు అందించాలని అన్నారు. దేశంలో సహకార రంగంలో ఉన్న ఏకైక విద్యుత్ సంస్థ సిరిసిల్ల సెస్ అన్నారు. సెస్‌ను కాపాడుకొవడం కాదు బలోపేతం చేయాలన్నారు. దేశంలో 24 గంటలు రైతంగానికి కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. నేతన్నలు, రైతులకు విద్యుత్ సౌకార్యలను మేరుగు పరచాలని అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పెద్దపెద్ద కంపెనిలు ఏర్పాటు చేయడం కోసం ముందుకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్,జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, శాసన మండలి సభ్యులు ఎల్ రమణ, మానకొండురు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, చొప్పదండి ఎమ్మెల్యే సుంక రవిశంకర్, నాస్కాబ్ చైర్మన్ కొండురి రవిందర్, పవర్‌లూండెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడురి ప్రవిణ్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతుబంధ్ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య,అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల నారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పాల్గొన్నారు.



# అందత్వ రహిత తెలంగాణకు కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

అదే స్ఫూర్తితో రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.గ్రామ పంచాయతీ,మున్సిపల్ వార్డు కేంద్రంగా క్యాంపులు నిర్వహించాలని,రాష్ట్రంలో అవసరం ఉన్న అందరికీ కంప్యూటరైజ్డ్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కండ్లద్దాలు,మందులు అందించాలని మంత్రి కోరారు. ఈ కంటి వెలుగు కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యంపిపిలు, జెడ్పిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.మొదటి విడత కంటి వెలుగు విజయవంతం చేసారని, అదే స్ఫూర్తితో,రెండో విడతను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. రేషన్ షాపులు,గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో క్యాంపుల నిర్వహించాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపు కొనసాగుతుందన్నారు. అనంతరం కంటి వెలుగు క్యాంపుల వివరాల బుక్‌లెట్‌ను మంత్రి ఆవిష్కరించారు.



# పరిశీలనాత్మక శక్తిని పెంచేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

మొదటి పేజీ తరువాయి...

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: విద్యార్థుల్లో శాస్త్రీయ అభిరుచి, పరిశీలనత్మాక శక్తిని పెంచేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహద పడుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. మంగళవారం రామగుండం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేర్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో 2023 పేరిట ఏర్పాటు చేసిన ఒక్క రోజు వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు జయాపజయాలపై దృష్టి సారించకుండా ప్రతి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని విజ్ఞానం పెంచుకోవాలని అన్నారు. ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలో ఒకరి ఆలోచనలు మరొకరు తెలుసుకొని విజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఆరోగ్యం, పరిశుభ్రత, గణిత నమూనాలు, పర్యావరణ హితమైన పదార్థాలు లాంటి ఏడు ఉప అంశాలతో ఏర్పాటు చేసిన ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు మొత్తం 162 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కమీషనర్ బి.సుమన్ రావు, ఎన్టీపీసీ అధికారులు సామ్యూల్ ప్రశాంత్, కెవిఎంకె శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.డోమినిక్, రాయపు రెడ్డి, నోయల్ జోసెఫ్, బి.మల్లేశం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రతన్ కుమార్, పెద్ద ఎత్తున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులున్నారు.

# పండగ దగ్గరకు వచ్చిన రేషన్ బియ్యం బియ్యం జాడలేదు..!

## - ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మంథని - ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సమీపిస్తున్నను ఇంకా రేషన్‌దుకాణాలు ఓపెన్‌కాకపోవటంతో ప్రజలు ఇబ్బందు లకు గురవుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అందరు పిండివంటలు చేసుకోవటం పరిపాటి. పిండి వంటలకు కావల్సిన ముఖ్యమైనవి బియ్యం రేషన్‌బియ్యం ఇంకా పంపిణీ కాకపోవటంతో ప్రజలు అనేక ఇబ ందులు పడుతున్నారు. ప్రతినెల 1వ తేది నుండి రేషన్ దుకాణాలు ఓపెన్ చేయాల్సిన డీలర్లు 10వ తేది అయినను ఇంకా రేషన్ దుకాణాలు తెరువకపోవటంతో ప్రతిరోజు తెల్ల రేషన్‌కార్డువారు ఆయా రేషన్ దుకాణాలకు వచ్చి తిరిగి వెళ్లిపోతున్నారు. రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ పాస్ మిషన్లు పనిచేయకపోవటంతో తాము రేషన్ సరుకులు ఇవ్వలేకపోతునా ్నమని



డీలర్లు చెపుతున్నారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్నను రేషన్ డీలర్లు, సంబంధిత అధికారులు స్పందించక పోవటంతో ప్రజలు ఇబ్బందులకు గురవు తున్నారు. దీనిపైన ఎవరిని స ంప్ర దించాలో తెలియక అమాయక ప్రజలు ప్రతిరోజు రేషన్ దుకాణాల చుట్టు తిరుగుతున్నారు. దీనిపైన ఇప్పటికైన సివిల్‌సప్లై అధికారులు, రెవెన్యూ అధికారులు స్పందించి రేషన్ సరుకలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరు తున్నారు. ఈపాస్ మిషన్‌లో సాంకేతిక లోపం తోనే సమస్య

**- తాహసీల్దార్ బండి ప్రకాశ్**

రేషన్‌దుకాణలు పదిరోజుల నుండి తెరుచుకోకపోవటం వెనుక వారి దుకాణాల్లో ఉండే ఈపాస్ మిషన్లలో వచ్చిన సాంకేతిక లోపం మూలంగానే ఈ సమస్య ఏర్పడిందని మంథని తాహసీల్దార్ బండి ప్రకాశ్ తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఇవ్వనున్న 5కిలోల బియ్యంకు తోడుగా మరో కిలో బియ్యం అదనంగా ఇచ్చే దానిలో పైనుండి జరుగుతున్న కసరత్తులో భాగంగానే ఈ పాస్ మిషన్లలో సాంకేతిక సమస్య ఏర్పడిందని ఇది రెండు రోజుల్లో పరిష్కారం అవుతుందని పండగలవు అందరికి రేషన్ సరుకులు అందిస్తామన్నారు.

## అంగారక చతుర్థి పూజలు అందుకున్న మహాగణపతి

### - అందంగా ముస్తాబుచేసిన దేవాలయం

మంథని - ప్రభాతవార్త



సంవత్సరంలో రెండు సార్లు వచ్చే అంగారక చతుర్థి ఈ సంవత్సరంలో జనవరిలో రావటంతో భక్తులు అనేక మంది మంథని పట్టణంలోని మహా గణపతి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగా రక చతుర్థిని పురస్క రించు కుని మంగళ వారం పట్టణంలోని తమ్మచెరువు కట్ట వీధిలో ఉన్న మహాగణపతి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి సాయంత్రం వరకు దేవాలయానికి భక్తులు పట్టణం నుండే కాకుండా ఇతర గ్రామాలనుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. అంగారక చతుర్థి రోజున నూతనంగా చతుర్థి దీక్షను స్వీకరించే వారు స్వామివారికి 121 మోదుకలు సమర్పించటం ఎంతో శ్రేయస్కరం ఈ సంకష్టహర చతుర్థి దీక్షను చేపట్టిన వారు చంద్రోయం అంనంతరం ఉపావాస దీక్షను విరమిస్తారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు పల్లి సంజీవ్, పల్లి రాము ఆధ్వర్యంలో స్వామివారిని అలంకరించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## మహిళ మృతికి కారకుడైన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూర్ గ్రామానికి చెందిన నక్క గంగారెడ్డి తన భార్య అనితను 2017 జనవరి 31న తన మోటర్ సైకిల్‌పై ఎక్కించుకొని జాబితాపూర్ నుండి జగిత్యాలకు వస్తుండగా మార్గమధ్యలో చిన్నగట్టు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం డ్రైవర్ పిట్టల చంద్రయ్య(మ్యాడంపెల్లి,మల్యాల్ మండలం) అజాగ్రత్తగా,అతివేగంగా బండి నడుపుకుంటూ వచ్చి మోటర్ సైకిల్‌కు టక్కర్ ఇవ్వగా నక్క గంగారెడ్డికి,అనితకు,పిట్టల లచ్చుమ్మకు తీవ్రగాయాలయ్యాయి.పిట్టల లచ్చుమ్మ కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా,ఇట్టి కేసులో ఎపిపి రాజేష్,కోర్టు కానిస్టేబుల్ గుండ హరిప్రసాద్‌లు కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టిన అనంతరం జగిత్యాల మొదటి అదనపు జెఎఫ్‌సిఎం న్యాయస్థానం మేజిస్ట్రేట్ జితేంధర్,నేరస్థుడైన ద్విచక్ర వాహన డ్రైవర్ పిట్టల చంద్రయ్యకు ఆరు నెలల జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పునిచ్చారని జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ తెలిపారు.

## టిటియు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త

టిటియు (తెలంగాణ టీచర్స్ యూనియన్) జగిత్యాల జిల్లా శాఖ క్యాలెండర్‌ను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆవిష్క రించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్.



## రోడ్డుపైన గుంతల మూలంగానే బస్సు ప్రమాదం జరిగింది

### - ఆర్టీసీ డిఎం శ్రీనివాస్

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని ఆర్టీసీ డిపోకు చెంది ఆర్టీసీ బస్సు సోమవారం రాత్రి ప్రమాదానికి గురైన సమయంలో బస్సుస్టీరింగ్ విరిగి ప్రమాదానికి గురైనట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని రోడ్డుపైన ఉన్న పెద్దపెద్ద గుంతల మూలంగా బస్సు అదుపు తప్పి చెట్టుకు ఢీకొన్నదని మంథని ఆర్టీసీ డిఎం శ్రీనివాస్ తెలిపారు. సోమవారం రాత్రి మంథని నుండి తాడిచెర్లకు వెలుతున్న ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు అడవిసోమన్‌పల్లి వద్ద రోడ్డుపైన పెద్దగుంతలు ఉండటంతో బస్సు ఓవర్‌టేక్ చేసే సమయంలో గుంతలో టైరు పడిపోవటంతో కమాన్‌పట్టి విరిగి అక్కడే ఉన్న మట్టిపై జారీ చెట్టుకు ఢీకొన్నదని ఆయన తెలిపారు. పత్రికల్లో వచ్చినట్లుగా స్టీరింగ్ విరిగి ప్రమాదం జరుగలేదని ఆయన తెలిపారు. బస్సు స్టీరింగ్‌కు ఏలాంటి లోపం లేదని ఆయన పేర్కొన్నారు.

## సాఫ్ట్‌బాల్ క్రీడల్లో మాడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్


చిగురుమామిడి, ప్రభాతవార్త





జనవరి 7వ తేదీన జరిగిన జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీలలో చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మాడల్ స్కూల్ నుండి కొంకట గౌతమ్, వేల్పుల అక్షరలు రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడ్డారని ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన నిర్మల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వేల్పుల అక్షర, ఇదే నెల 21వ తేదీన భూపాలపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో కొంకట గౌతమ్ కూడా పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. మాడల్ స్కూల్ విద్యార్థుల రాష్ట్రస్థాయి ఎంపిక పట్ల మండల విద్యాధికారి కె శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ పూదరి అరుణ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. సాఫ్ట్‌బాల్ క్రీడలో విద్యార్థులకు చక్కటి శిక్షణను అందించిన వ్యాయామ ఉపాధ్యాయురాలిని ఈ సందర్భంగా అభినందించారు.

## నేరాలు-దారుణాలు



## తక్షణమే స్పందించిన 108 సిబ్బంది

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని మార్కెట్ రోడ్డు సమీపంలో ఒక వ్యక్తి నీరు వెడి చేసుకునే సమయంలో మంటలు అంటుకుని గాయపడగా 108 సిబ్బంది తక్షణమే స్పందించి సహాయక చర్యలను చెపట్టి కరీంనగర్ ఆసుపత్రికి తర లించారు. ఈమేరకు మార్కెట్ రోడ్డులో నివసించే ఎలిగేటి నారాయణ (60) నీటిని వేడి చేసుకునే సమ యంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని యాభై శాతం వరకు కాలిపోగా 108కు సమాచారం అందించడంతో ఈఎమ్‌టి తాళ్లపల్లి గంగయ్య గౌడ్, డ్రైవర్ శ్రీనివాస్‌లు స్పందించి హుటహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా వీర్ల జన్మదిన వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిల్ విండో చైర్మెన్ వీర్ల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను సర్పంచ్ ల ఫోరం మండలశాఖ అద్వర్యంలో పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిచపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఒంటెల అమరేందర్ రెడ్డి, జవ్వాజి శేఖర్, బక్కశెట్టి నర్సయ్య, చాడ చంద్రశేఖర్ రెడ్డి, పంజాల జగన్‌మోహన్ గౌడ్, నాగుల శేఖర్ గౌడ్, సాదు మునిందర్ రెడ్డి, జాడి రాజమల్లు, జంగిలి రాజమౌళి, ప్రభాకర్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ తిరుపతి, మాజీ ఎంపిపి కిష్టారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ వెంకట్‌రెడ్డి, ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## గుండె పోటుతో తాపీ మేస్త్రీ మృతి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల కేంద్రానికి చెందిన గుడి కందుల మల్లేష్ (42) అనే తాపీ మేస్త్రీ మంగళవారం గుండె పోటుతో మృతి చెందాడు. మంగళవారం పనికి వెళ్తున్న సమయంలో మల్లేష్‌కు ఛాతిలో నొప్పి వస్తుందని ఇంటికి రాగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా, మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మల్లేష్ మృతి పట్ల తాపీ మేస్త్రీ సంఘం సంతాపం తెలిపింది.

## రోడ్డు భవనాల శాఖ ఉద్యోగి పై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం లస్మక్క పల్లి గ్రామంలో కూర రాజిరెడ్డి స్థలంలోని ప్రధాన రహదారి అనుకుని ఉన్న ప్రమా దకర బావిని పూడ్చ డానికి రోడ్డు భవనాల శాఖ ఉద్యోగి బొడ్డు సమ్మ య్య, కూర రాజిరెడ్డిలు అదే గ్రామానికి చెందిన గెల్లు శ్రీనివాస్‌ను నమ్మించి ఎమర్జెన్సీ ఫండ్ ద్వారా డబ్బులు ఇస్తానని చెప్పడంతో బావిని సొంత ఖర్చులతో పూడ్చినప్పటికి బిల్లు డబ్బులు రాకపోవడంతో ఇద్దరిని డబ్బులు ఇప్పించాలని ప్రశ్నించగా వారు బెదిరించినందున బాధితుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

# ఐజెయు జాతీయ కౌన్సెల్ సభ్యునిగా నియమితులైన నాయిని మధునయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త: గోదావరిఖని సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునయ్య ఐజెయు (ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్) జాతీయ కౌన్సెల్ సభ్యునిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఐజెయు అధ్యక్షులు వినోద్ కోహ్లీ, సెక్రటరీ జనరల్ సభా నాయక్‌లు మంగళవారం సాయంత్రం ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన మూడు రోజుల ఐజెయు ప్లీనరీ సమావేశంలో జాతీయ కార్యవర్గం కౌన్సెల్ సభ్యుల ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె హెచ్143 రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టెంజ్యు, అధ్యక్షుడు ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శి రమణ కుమార్‌లకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్, రాష్ట్ర యూనియన్ కార్యదర్శి బిజిగిరి శ్రీనివాస్‌కు నాయిని మధునయ్య కృతజ్ఞతలు తెలిపారు. కాగా నాయిని మధునయ్య ఐజెయు జాతీయ కౌన్సెల్ సభ్యునిగా నియమితులైన సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తగరం శంకర్, జిల్లా కమిటీ అధ్యక్షులు ఎ.రవీందర్ రెడ్డి, నాయకులు విలాసాగరపు శ్రీనివాస్, ముచ్చుకుర్తి కుమార్, పూసాల మోహన్, సిరిమల్ల మధు, కె.శ్రీనివాస్, గంట రవీందర్, వరుణ్, గోదావరిఖని ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లెంకి లచ్చయ్య, వార్త పెద్దపల్లి జిల్లా బ్యూరో గడ్డం రవీందర్‌తోపాటు పలువురు జర్నలిస్టులు హర్షం ప్రకటించారు. నాయిని మధునయ్యను ఎంపిక చేసేందుకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కార్యదర్శి బిజిగిరి శ్రీనివాస్‌లకు వారు ధన్యవాదాలు తెలిపారు.



## కంటి వెలుగుపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రత్యేక అధికారి రాంబాబు, చైర్‌పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. తప్పకుండా కంటి పరీక్షలను చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి మదుసుదన్, డిఎంసి శ్రీవాణి, ఎడిఎంసి మానస, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించి వేధించిన మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దళిత ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషించి బలవంతంగా గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టించి అవమానించిన మతోన్మాద బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పి దుండగులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఇలాంటి సంఘటనలను ఖండించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

సైదాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని ఆకునూరు గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎంపి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... ఆకునూర్ గ్రామ సర్పంచ్ రమణారెడ్డి ఎమ్మెల్యే సతీష్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించా మన్నారు. ఆకునూర్ గ్రామాన్ని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ గ్రామాన్ని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఇటీవలనే నూతన గ్రామ పంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేశారని, అలాగే ఆకునూర్‌లో సబ్ స్టేషన్, గోదాముల నిర్మాణం, సిసి రోడ్లు, రైతు వేదిక ఏర్పాటు చేశారని అన్నారు. ఇప్పటికైనా సర్పంచ్ రమణారెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్దిపడిగె రవీందర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు పొడిశెట్టి శ్యామ్, గుడికందుల రాజు, అందె స్వామి, కొల్ల శంకర్‌రెడ్డి, రాంరెడ్డి, ఈదులకంటి సతీష్‌రెడ్డి, ముత్యాల వీరారెడ్డి, సాదిక్, రఫీ, మామిడి సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :




రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు సంబంధితాధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ జిల్లా స్థాయి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ పనుల వివరాల గురించి చర్చించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టిందని మిషన్ భగీరథ పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించరాదన్నారు. ఎక్కడైనా మిషన్ భగీరథ పైపులు లీకేజి గుర్తినట్లయితే త్వరితగతిన స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టి బాగు చేయాలని సూచించారు. ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు నిమిత్తం

# సర్పంచ్ ఔదార్యం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామస్తులు దాతల రూపంలో ముందుకు రావడంతో గ్రామంలో ఎనిమిది సీసీ కెమెరాలు, కొండాపూర్ స్టేజీ వద్ద మరో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. సీసీ కెమెరాల పనితీరు కోసం కావల్సిన మానిటర్‌ని గ్రామ సర్పంచ్ పెద్దపల్లి భవాని అరుణ్ కుమార్ డొనేట్ చేశారన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలకు సీసీ కెమెరాలు రక్షణ వలయాల్లాగా పనిచేస్తాయని, ఏర్పాటు చేసిన మనమే వాటిని నిరంతరం పరిరక్షించుకోవాలని గ్రామస్తులను కోరుతూ, సహకరించిన దాతలకు సర్పంచ్ భవాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రవీందర్, పోలీస్ కానిస్టేబుల్స్ రాజశేఖర్, ఓదయ్య, సిబ్బంది సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## మొగ్గి పురుగు నివారణకు రైతులకు సూచనలు

చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో వరి పంటలో మొగ్గిపురుగు నివారణకు రైతులకు మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ పలు



సూచనలు చేశారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే రైతులు అధిక దిగుబడిని పొందే అవకాశం ఉంటుందని అన్నారు. వీటిని నివారణకు లాంద స్యలోత్రిన్ 1.5 ఎమ్.ఎల్ – 2 మి.లీ./ లీటర్ నీటికి, వేప నూనె 5మి.లీ./లీటర్ నీటికి కలిపి పిచికారి చేసినచో మోగి పురుగు నివారించవచ్చని జింక్ లోపాల సవరణకు జింక్ 2 గ్రాములు/లీటర్ నీటికి పిచికారి చేసినచ జింక్ లోపాలను సవరించవచ్చని రైతులకు సూచనలు అందించారు.

## పిఎమ్ఇజిపిపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని జిఆర్ఆర్ గార్డెన్‌లో పిఎమ్ఇజిపి పై పలువురి నిరుద్యోగులకు అవగాహన కల్పించారు. ఇండస్ట్రీయల్ రుణాలు, ఏ విధంగా తీసుకోవడం, చెల్లించడం ఉపాధి గల అవకాశాలను యువకులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలపై అవగాహన ఉండాలని పలువురు సూచనలు చేశారు. నిరుద్యోగులు ఈ అవకాశాలను వినియోగించుకుని ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఎంపిపి చిలుక రవీందర్, ఎంపిడిఓ స్వరూప, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ రాంబాబు, ఎల్‌డిఎం ఆంజనేయులు, ఇండస్ట్రీయల్ అధికారి నవీన్, మెప్మా పిడి మదుసుదన్, ఎంపిటిసిల ఫోరం మండల కన్వీనర్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, డిఎంసి శ్రీవాణి, ఎడిఎంసి మానస, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ప్రాణాలను కాపాడిన శ్రీనివాస్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఆత్మ హత్య చేసుకు నేందుకు గోదావరిలో దూకిన తల్లి, ఇద్దరు బిడ్డలను అటుగా వెళ్తున్న గోదావరి ఖని చెందిన సింగరేణి కార్మికుడు ఈరవేన శ్రీనివాస్ తన ప్రాణాలకు సైతం తెగించి కాపాడగా, పలువురు నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని వైట్ హౌస్ వద్ద ఈరవేన శ్రీనివాస్‌కు నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీటి బాలరాజు, నారాయణదాసు మారుతి, మేకల సమ్మయ్య, మహమ్మద్ సన్నీ, దేవీ లక్ష్మి నర్సయ్య, పాతపల్లి రవి, బక్కి కిషన్, జిట్టవేన ప్రశాంత్, ముడతనపల్లి సారయ్య, జక్కుల తిరుపతి, తోడేటి శంకర్, నూతి తిరుపతి, అక్రం, సంపత్, గోసుల రవీందర్ తదితరులున్నారు.

జగిత్యాల వార్త

# రేషన్ బియ్యం వెంటనే పంపిణీ చేయాలి

## గొల్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

నెల పదిరోజులు గడిచినా ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు ఇచ్చే రేషన్ బియ్యం పంపిణీ చేయకపోవడంతో పేద,మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,వెంటనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని కోరుతూ మంగళవారం గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ



ప్రభుత్వం ప్రతినెల ఒకటవ తేదీ నుండి పదవ తేది వరకు పంపిణీ చేయవలిసిన రేషన్ బియ్యం,10వ తేది గడుస్తున్నా,మూడు రోజుల్లో సంక్రాంతి పండుగ ఉన్నప్పటికి,నేటి వరకు ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయక పోవడం,పేద ప్రజలను ఇబ్బందు లకు గురి చేయడమేనని అన్నారు.కావున వెంటనే రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిర్ర గంగాధర్,సారసాని తిరుపతిరెడ్డి,రెవెల్ల సత్య నారాయణ, పురంశెట్టి వెంకటేష్, ఎంపిటిసి లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్, చిర్ర దిలీప్,చెవులమద్ది గంగాధర్, రమేష్, టౌన్ అధ్యక్షులు నేరెళ్ల మహేష్,నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రెండవ విడుత మన ఊరు మన కోచింగ్ ప్రారంభం

**-శిక్షణ కోసం జనవరి 15వరకు పేర్లు నమోదు చేసుకోవాలి**

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త



మన ఊరు మన కోచింగ్ సెంటర్ ద్వార మొదటి విడుత ఎస్సై, కానిస్టేబుళ్ల నియామాకం కోసం శిక్షణ పొందిన వారిలో 130మందికి పైగా అభ్యర్థుల ప్రిలిమినరి, ఈవెంట్స్‌లో ఎంపికైన మేయిన్స్‌కు సిద్ధం కాగా వారికోసం తిరిగి రెండవసారి మంథనిలో మన ఊరు మన కోచింగ్ సెంటర్ ద్వార అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణ ఇచ్చే విధంగా నేటి నుండి కోచింగ్ సెంటర్ ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలిపారు. జనవరి 11 ఉదయం 10గంటలకు పట్టణంలోని నృసింహా గార్డెన్స్‌లో ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకునే అభ్యర్థులు ఈనెల 15లోపు ఎస్సై, కానిస్టేబుల్స్ మేయిన్‌కు ఎంపికైన అభ్యర్థులతోపాటు గ్రూప్-4, గ్రూప్-3, గ్రూప్-2, గ్రూప్-1తో పాటు ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంథని నియోజకవర్గానికి సంబంధించిన వారు ఫోటో ఆదార్‌కార్డు ఆన్‌లైన్ ధరఖాస్తులో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డిని సన్మానించిన ధరూర్ క్యాంప్ వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వకేట్స్

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని 8వ వార్డులో గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ధరూర్ వాకర్స్ అడ్వకేట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.వారు సంఘ అభివృద్ధిలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకు నడిపిస్తున్నారు. మరెన్నో పదవులు పొందాలని కోరుతూ సన్మాన కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షులు ఐల్నేని వెంకటేశ్వరరావు,క్యాషియర్ కమటాల సునీల్,అడ్వకేట్స్ ఎనుగంటి రామచంద్రం,కొండ పలుకుల వెంకటేశ్వరరావు,ఓం ప్రకాష్, సురేష్, సత్యం, భాస్కర్ గౌడ్,ప్రసాద్‌రావు, ఈశ్వర్, విటల్, పవన్,సతీష్, సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా మార రమేష్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం రాజనర్సు, గౌరవ అధ్యక్షులుగా వీర లక్ష్మణ్, ముఖ్య సలహాదారుగా చాట్ల ఆగయ్య, సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా లింగం శ్రీనివాస్, కోశాధికారిగా రాజయ్య, ఉపాధ్యక్షులుగా కొండం శ్రీనివాస్ రెడ్డి, కె.రామచంద్రం, ఐల రమేష్, కుమారస్వామి, కార్యదర్శులు బిరుదు మధుసూదన్, సీమా బేగం, జాడి రవి, బొంకూరి ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ సోషల్ ఫోరం తరుపున భవిష్యత్‌లో వినూత్నమైన కార్యక్రమాలతో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సాంఘిక శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి ఆర్జీ3, ఏపిఎల జీయంలు

రామగిరి, జనవరి10, ప్రభాతవార్త



ప్రతి కార్మికుడు తమకు కేటాయించిన పని స్థలాల్లో క్రమశిక్షణతో పాటుగా రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులను నిర్వహించాలని ఆర్జీ3,ఏపిఎల జీయంలు టీవిరావు, ఎన్‌వికెలు మంగళవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని ఆర్జీ3 ఏరియాలో విధులు నిర్వహిస్తూ ఇటీవలే అనారోగ్య కారణాలతో మెడికల్ అన్‌ఫిట్ అయ్యిన అరుగురికి, అదే విధంగా ఏపిఎ ఏరియాలో విధులు నిర్వహిస్తూ ఇటీవలే అనారోగ్య కారణాలతో మెడికల్ ఆన్‌ఫిట్ అయ్యిన నలుగురికి జీయంలు వేర్వురుగా కార్మికులు కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను జీయంలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిత్యం క్రమం తప్పకుండా విధులకు హాజరైతూ, క్రమశిక్షణతో పాటు రక్షణలు సూత్రాలను తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం వారిదంరికీ ఏఎల్‌పి గనికి పోస్టింగ్ ఇచ్చారు. ఈ వేర్వురు కార్యక్రమంలో ఏరియా టీబిజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, ఎస్‌ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, అధికారుల సంఘం ప్రతినిధి వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

## మెగా రంగోలి పోస్టర్ ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సంక్రాంతిని పురస్కరించుకొని ఈ నెల 12న గోదావరిఖని జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా రంగోలి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను యైటింక్లయిన్‌కాలనీలోని రాణి రుద్రమ దేవి సర్కిల్ వద్ద మహిళలు ఆవిష్కరించారు. పోటీల్లో పాల్గొనేందుకు 9989178129, 9676832742 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. మొదటి బహుమతిగా 30వేలు, రెండవ బహుమతిగా 20వేలు, మూడవ బహుమతిగా 10వేల నగదు బహుమతులు అందించడం జరుగుతుందని, అదేవిధంగా 10 మందికి కన్సోలేషన్ బహుమతులుగా వెయ్యి రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో స్వప్న, అక్షయ, శరణ్య, శ్రీలత, కమల, జ్యోతి, పద్మ, సంధ్య, రమ, శివ రంజని, సమత, సుమలత, స్వరూప తదితరులున్నారు.

## ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్నా

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో సొంత నివాసం లేని నిరుపేద కుటుంబ ంలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు, ఆర్థిక సాయ ంతో పాటు, నిత్యవసర కిరాణం సరుకులు,అందించడం కొరకు,మన జగిత్యాల జిల్లాలో ఒక స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పారు.ఇట్టి సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున జగిత్యాల పట్టణ వీక్లి బజార్‌కు చెందిన గుండేటి మల్లేషం(64) మరణించగా వారి కుటుంబానికి ఆర్థికంగా 5 వేల రూపాయలు,నిత్యవసర సరుకులను శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్,అలిశెట్టి ఈశ్వరయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సేవా కార్యక్రమంలో అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు జోగ మల్లేషం,గుండేటి స్వరాజ్యం,పద్మశాలి సేవా సంఘం డైరెక్టర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కంటింగ్ కార్యక్రమం కోరుట్ల కాలేజి గ్రౌండ్‌లో జగిత్యాల జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అడ్‌హాక్ కమీటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అడ్‌హాక్ కమీటి సభ్యులు,సీనియర్ క్రీడాకారులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని వీర్ల వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెద్దపల్లి డిఈవోకు వినతి అందజేసిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



టెన్త్ పరీక్షల్లో ఛాయిస్ ప్రశ్నలు పెంచాలని, వ్యాస రూప ప్రశ్నలు సెక్షన్ల వారీగా చేయాలని, పరీక్షలు రోజు విడిచి రోజు నిర్వహించాలని కోరుతూ పెద్దపల్లి డిఇఓకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి అందించిన వారిలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్, జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్, నాయకులు చాట్ల శశి ధర్, కొండ విష్ణు, సాత్విక్ ఉన్నారు.

మెటుపల్లి వార్త

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించాలి

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సూచన మేరకు హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంపై పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ మేరకు కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల స్థాయి నుంచి బూత్ లెవల్ వరకు గ్రామాల్లోని ప్రతి గడప గడపకు వెళ్ళి గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనుల గురించి అందరికి తెలిసేలా కార్యక్రమం చేపట్టాలన్నారు. ముఖ్యంగా వృద్ధులకు పెన్షన్ల విషయంలో ఉన్న అపోహను పోగొట్టాలని ఏ పార్టీ గెలిచినా వారి పెన్షన్లు వస్తాయని ప్రజలకు తెలియా జేయాలన్నారు. బిఆర్ఎస్ గెలిస్తేనే పెన్షన్లు వస్తాయని చాలామంది బిఆర్ఎస్ నాయకులు వృద్ధుల్లో ఒక అపోహను పెట్టారని ఆపోహను పోగొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. అలాగే రైతు సమస్యలపై కాంగ్రెస్ చేసిన, చేస్తున్న ఉద్యమాలను గ్రామంలోని ప్రతి రైతుకు వివరించాలని, ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రెండు లక్షల ఋణమాఫీ చేస్తామని చెప్పిన రాహుల్ గాంధీ మాటలను ప్రతి రైతుకు వివరించాలన్నారు. దేశం కోసం దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న జోడో యాత్రలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ సకల జనుల కోసం పోరాటం చేస్తుందని వాటి గురించి ప్రజల్లో తెలియా జేయాల న్నారు. పేద వాళ్ళు ఒక సిలిండర్ కొనాలంటే ఎంత భారం పడు తుందో అని తెలిపారు. నిత్యా వసర రేట్లు ఆకాశాన్ని అంటాయని వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఒక సం. పాటు కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకుడు నుండి ప్రతి కార్యకర్త పని చేస్తేనే కాం గ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేందర్‌రెడ్డి, నాయకులు కోటగిరి వెంకట స్వామి, కొమటిరెడ్డి లింగారెడ్డి, మహిళా పట్టణాధ్యక్షురాలు అందె కవితరాణి, తుమ్మనపల్లి రాంప్రసాద్, దుర్గం శేఖర్, కంబ సురేష్, ఆకుల రాము, బొడ్ల ఆనంద్, కొమ్ముల సంతోష్‌రెడ్డి, రాజగౌడ్, జెట్టి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోడి పాలనలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

**- ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:




భారతప్రధాన నరేంద్ర మోడి పాలనలో దేశంలో యూనివర్సిటీలు, కళాశాలలు, సీట్లు పెంచుతూ దేశ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కేంద్ర యువజనవ్యవహారాల మంత్రిత్వ నెహ్రూయువకేంద్ర సంఘటన సంయుక్తంగా నిర్వహించిన యువతలో నాయకత్వ అభివృద్ధి ద్వారా సామాజిక వికాసం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వివిధ యువజన సంఘాలు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ 2014 వరకు దేశంలో ఎంబిబిఎస్, పిజి వైద్య విద్య సీట్లు 82 వేలు ఉంటే మోడి వచ్చాక వైద్య సిట్లు ఇప్పుడు లక్షయాబది వేలకు, వైద్య కళాశాలలు 387 నుండి 596 కు పెంచడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు తాడూరి శివకృష్ణ, అనుకారి సాయికృష్ణ, రాజు, శివకుమార్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ అభివృద్ధిపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సూచన మేరకు హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంపై మెట్‌పల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం మెట్‌పల్లిలో మంగళవారం జరిగింది. ఈ మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డిలు మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల స్థాయి నుంచి బూత్ లెవల్ వరకు గ్రామాల్లోని ప్రతి గడప గడపకు వెళ్ళి గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనుల గురించి అందరికి తెలిసేలా కార్యక్రమం చేపట్టాలన్నారు. ముఖ్యంగా వృద్ధులకు పెన్షన్ల విషయంలో ఉన్న అపోహను పోగొట్టాలని ఏ పార్టీ గెలిచినా వారి పెన్షన్లు వస్తాయని ప్రజలకు తెలియాజేయాలన్నారు. బిఆర్ఎస్ గెలిస్తేనే పెన్షన్లు వస్తాయని చాలామంది బిఆర్ఎస్ నాయకులు వృద్ధుల్లో ఒక అపోహను పెట్టారని ఆపోహను పోగొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. అలాగే రైతు సమస్యలపై కాంగ్రెస్ చేసిన, చేస్తున్న ఉద్యమాలను గ్రామంలోని ప్రతి రైతుకు వివరించాలని, ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రెండు లక్షల ఋణమాఫీ చేస్తామని చెప్పిన రాహుల్ గాంధీ మాటలను ప్రతి రైతుకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి యేలేటి మహిపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, వెంపేట్ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు పిడుగు తిరుపతిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్, రామానుజం, ఆరెల్లి చిరంజీవి, దేవదాస్, లక్ష్మిరెడ్డి, మెట్‌పల్లి మండలా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కపల్లి లింగారెడ్డి, ప్రశాంత్, ఉస్మాన్, జీవన్‌రెడ్డి, శివ, శ్రీను, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా గుర్తించాలి

**- ఎమ్మెల్యే సతిమణి సుంకే దీవేన**

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ సతీమణి సుంకె దీవేన అన్నారు. ఈ మేరకు ఆమె జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరు జన్మదినం సందర్భంగా కనీసం ఒక్కమొక్కనైనా నాటితే ఆ మొక్కలు వృక్షాలుగా మారి మనకు రక్షణగా నిలుస్తాయని అన్నారు. నేటి నవీన నాగరికత యుగంలో మానవుని అవసరాలకు నాటిన వృక్షాలను కొట్టి వేస్తున్నారని దానివల్ల పర్యావరణం దెబ్బతిని ప్రకృతి గాడి తప్పుతుందని అన్నారు. ప్రతి ఇంట్లో పోలాలలో సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో మొక్కలను నాటుకోవాలని అన్నారు. రాజ్యసభ సభ్యులుసంతోష్ కుమార్ గ్రీన్ చాలెంజ్‌ను స్వీకరించి తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడంతో పాటు మరో పదిమందితో మొక్కలు నాటించాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు.

## సంక్రాంతి పండుగ వస్తున్నా రేషన్ బియ్యం పంపిణీ లేదు

**-కేంద్రం వాటా ఇచ్చిన పంపిణీ చేయని రాష్ట్ర ప్రభుత్వం**

**-బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకెట విజయ్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగ రాబోతున్న సమయంలో ప్రతి నెల ఒకటవ తారీఖున రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సి ఉన్నా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం బియ్యం పంపిణీ చేయకపోవడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకెట విజయ్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వాటా కింద బియ్యాన్ని సరఫరా చేసినా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయకుండా టెక్నికల్ ప్రాబ్లమ్ అని చెబుతూ కాలయాపన చేస్తుందన్నారు. సంక్రాతి పండుగకు పిండి పదార్థాలు చేసుకునే తరుణంలో బియ్యం పంపిణీ చేయకపోవడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు నిరాశతో ఉన్నారాని కేంద్ర ప్రభుత్వం ఒక వ్యక్తికి 5కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేసిందని రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తే పేద, మధ్య తరగతి కుటుంబాలు సంక్రాంతి పండుగను జరుపుకుంటారాని వేంటనే రాష్ట్రప్రభుత్వం కళ్ళు తెరిచి బియ్యం పంపిణీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మల్లాపూర్‌లో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సూచన మేరకు హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంపై మల్లా పూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ మేరకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల స్థాయి నుంచి బూత్ లెవల్ వరకు గ్రామాల్లోని ప్రతి గడప గడపకు వెళ్ళి గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనుల గురించి అందరికి తెలిసేలా కార్యక్రమం చేపట్టాలన్నారు. ముఖ్యంగా వృద్ధులకు పెన్షన్ల విషయంలో ఉన్న అపోహను పోగొట్టాలని ఏ పార్టీ గెలిచినా వారి పెన్షన్లు వస్తాయని ప్రజలకు తెలియాజేయాలన్నారు. బిఆర్ఎస్ గెలిస్తేనే పెన్షన్లు వస్తాయని చాలామంది బిఆర్ఎస్ నాయకులు వృద్ధుల్లో ఒక అపోహను పెట్టారని ఆపోహను పోగొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. అలాగే రైతు సమస్యలపై కాంగ్రెస్ చేసిన, చేస్తున్న ఉద్యమాలను గ్రామంలోని ప్రతి రైతుకు వివరించాలని, ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రెండు లక్షల ఋణమాఫీ చేస్తామని చెప్పిన రాహుల్ గాంధీ మాటలను ప్రతి రైతుకు వివరించాలన్నారు. జోడో యాత్రలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ సకల జనుల కోసం పోరాటం చేస్తుందని వాటి గురించి ప్రజల్లో తెలియా జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోటగిరి ఆనంద్‌గౌడ్, మరిపెల్ల మల్లయ్య, మిట్టపల్లి జీవన్‌రెడ్డి, మినుగు నరేష్, సుంకెట నారాయణరెడ్డి, యర్ర భూమయ్య, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, లింగారెడ్డి, బుచ్చయ్య, రాజరెడ్డి, జగన్‌రెడ్డి, పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ఎస్సైని సన్మానించిన బిజెపి, బిజెవైఎం నాయకులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ఎస్సైగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన గాజుల శ్యామ్‌రాజ్‌ని మెట్‌పల్లి బిజెపి, బిజెవైఎం, ఒబిసి మోర్చా నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ మెట్‌పల్లి ప్రాంతంలో శాంతి భద్రతలకు లోబడి ప్రతి ఒక్కరు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్‌యాదవ్, ఒబిసి మోర్చా పట్టణాధ్యక్షుడు ముద్రకోలా రాజ్‌కుమార్, బిజెవైఎం పట్టణా కార్యదర్శి కలికోట శ్రీకాంత్, కిషోర్, నరసింహచారి, బొడ్ల రాజేష్, తదితరులున్నారు.

## 1వ గని కార్మికులకు క్యాలెండర్ పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ గని కార్మికులకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ రూపొందించిన క్యాలెండర్లను మంగళవారం పంపిణీ చేశారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ క్యాలెండర్‌ను రూపొందించడం జరిగిందని పాతపల్లి ఎల్లయ్య యాదవ్ తెలిపారు. భవిష్యత్‌లో తనను రామగుండం అభ్యర్థిగా ఆశీర్వదిస్తే, కార్మికుల సమస్యల పరిష్కారానికి తన సాయశక్తుల కృషి చేయడమే కాకుండా, వారికి అన్ని రకాలుగా అండగా ఉంటానని పాతపల్లి ఎల్లయ్య యాదవ్ హామీ ఇచ్చారు.

# హత్ సే హత్ జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్




పెగడపల్లి - ప్రభాతవార్త : పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రారంభించే హత్ సే హత్ జోడో అభియాన్ యాత్రను ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ అన్నారు. మండలంలోని పార్టీ కార్యాల యంలో మంగళవారం జెండా అవిష్క రించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాహుల్ గాంధీ చేస్తున్న జోడోయాత్ర, రేవంత్ రెడ్డి ప్రారంభించే హత్ సే హత్ జోడో అభియాన్ యాత్ర ద్వారా రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంద న్నారు. పార్టీ అధికారం లోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త గ్రామంలో ఇంటింటికి తిరు గుతూ వాల్ పోస్టర్లు, కర పత్రాలు పంపిణీ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న నిరంకుశ పాలనను ఎండ గట్టాలని, యాత్రలో మండలం నుండి అధిక సంఖ్యలో కార్య కర్తలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్య క్షులు సంది మల్లారెడ్డి, తడ గొండ రాజు, ప్రధాన కార్య దర్శులు గోగూరి సతీష్‌రెడ్డి, విజయ భాస్కర్, నాయ కులు ఒరుగల శ్రీనివాస్, ఆకుల విష్ణు, సురకంటి సత్తిరడ్డి, సింగసాని స్వామి, పటేల్ సత్యనారయణ రెడ్డి, తోట మల్లేశం, మద్దెల సుధీర్, దేశెట్టి లక్ష్మీరాజం, పరుషోత్తం, అనీల్ గౌడ్, వద్లూరి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# ఇంగ్లీష్ భాష ప్రాముఖ్యతను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి

## మండల విద్యాధికారి శ్రీనివాస్

పెగడపల్లి - ప్రభాతవార్త :




ఇంగ్లీష్ భాష ప్రాముఖ్యతను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్‌సి ఇఆర్‌టి, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో మండల స్థాయిలో స్పెల్ విజార్డ్, స్టోరి టెల్లింగ్ అంశాలలో మండల స్థాయి పోటీలను నిర్వహించారు. ప్రతి ఉన్నత పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. స్పెల్ విజార్ట్ అంశంలో మొదటి బహుమతి హర్షవర్ధన్, రెండవ బహుమతి రాహుల్, స్టోరి టెల్లింగ్ అంశంలో మొదటి బహుమతి మోడల్ స్కూలుకు చెందిన విదార్థి సంజన ప్రియా, రెండవ బహుమతి మోడల్ స్కూలుకు చెందిన విదార్థి హేమ, తృతీయ బహుమతి జెడ్పీహెచ్ఎస్ పెగడపల్లికి చెందిన విద్యార్థి కళ్యాణి మంచి ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్,ఎస్ఐ శ్వేత, జెడ్పీహెచ్ఎస్ పెగడపల్లి ప్రధానోపా ధ్యాయులు లచ్చయ్య, ఆంగ్ల ఉపాధ్యాయులు ఆర్గనైజర్ ఇర్షద్ అలీ, జమీల్, డైసీ రాణి, అప్రో జహాన్, కిషన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, జమున, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాములపల్లెలో కేసీఆర్ కప్ ప్రారంభించిన ఎంపీపీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఎలిగేడు మండలం రాములపల్లి గ్రామంలో కేసీఆర్ కప్ పోటీలను ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావుల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాటులకు లోను కాకుండా క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. వాలీబాల్ కబడ్డీ క్రికెట్ పోటీలను గ్రామస్థాయిలో ఎంపికైన జట్టు మండల స్థాయిలో పోటీ పడవలసి ఉంటుందని మండల స్థాయిలో గెలిస్తే జిల్లా స్థాయిలో ఆడిగెలిచిన జట్టుకు బహుమతులను ప్రధానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సౌమ్య,గోపు విజేందర్‌రెడ్డి,ఎలిగేడు సింగిల్విండో చైర్మన్ గోపు విజయభాస్కర్,ఎంపీటీసీ ప్రేమలత,నాయకులు బద్దం తిరుపతి రెడ్డి, వొద్ది తిరుపతి, సత్యం,పోచాలు,బసంపల్లి వినోద్,విజయ్, మధు, కోమల్‌రెడ్డి, సంజయ్‌రెడ్డి,యూత్ నాయకుడు ప్రవీణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయాలి

## - అడవీ శ్రీరాంపూర్ సర్పంచ్ సమ్మయ్య యాదవ్

ముత్తారం, ప్రభాతవార్త.



రైతులు వరికి ప్రత్యా మ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయాలని అడవీ శ్రీరాంపూర్ సర్పంచ్ సమ్మయ్య యాదవ్ గ్రామ రైతులకు సూచించారు. మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన రైతులు సాగు చేసిన ఆయిల్ పామ్ పంటలను ఎఈవో మౌనికతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వసతి తక్కువగా ఉన్న రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగు చేయాలని, ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులు కేవలం వరి వైపే కాకుండా ఇతర వాణిజ్య పంటలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఈవో మౌనిక, నిమ్మతి రవి, గ్రామ రైతులున్నారు.

# విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని అడవీ శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామానికి చెందిన బిరుదు రాజయ్య అనే సింగరేణి కార్మికుడు తన తండ్రి బిరుదు రామన్న జ్ఞాపకార్థం చదువుల తల్లి సరస్వతి దేవీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం గ్రామ సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, విగ్రహ దాత బిరుదు రాజయ్య, పాఠశాల హెచ్ఎం పుష్పలతతో కలిసి పనులను పరిశీలించారు. ఈ నెల 26న వసంత పంచమి శుభ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముహూర్తం ఖరారు చేసినట్లు దాత బిరుదు రాజయ్య తెలిపారు. 25న సరస్వతి దేవీ విగ్రహానికి ప్రత్యేక పూజ, గంగా నదిలో పుణ్య స్నానము, యాగం,హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, 26న ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జడ్పి చైర్మన్, మంథని ఎమ్మెల్యే, మండలంలోని ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

# ఎలిగేడు డిప్యూటీ తహసీల్దార్‌గా ఎన్.సాయికృష్ణ



ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు డిఫ్యూటీ తహసీల్దార్‌గా సాయికృష్ణ నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన రాముడు పెద్దపల్లి ఆర్డిఓ కార్యాలయానికి బదిలీ కాగా ఆయన స్థానంలో వచ్చిన సాయికృష్ణ మంగళ వారం బాధ్యతలు చేపట్టారు.




# నేడు మల్యాల మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల ప్రభాత వార్త: కొడిమ్యాల మండలం పూడూరు 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో స్పెషల్ మెయింటెనెన్స్ పనులు నిర్వహిస్తున్నందున ఈ నెల 11న బుధవారం మల్యాల మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మల్యాల విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ బాలలింగం ఒక ప్రకటనలో తెలిపారు, దీనివలన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తాటిపల్లి, తక్కళ్ళపల్లి, మద్దుట్ల, కొండగట్టు, రాంపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నందున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# సైక్లిస్టుకు ఆర్థిక సహాయం అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



జర్నీ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, గో గ్రీన్‌లో భాగంగా భారత దేశం మొత్తం సైకిల్ యాత్ర చేస్తున్న దిలీప్ యాత్రలో భాగంగా సుల్తానాబాద్‌కు చేరుకోగా దిలీప్‌భరత్‌మాలిక్‌ను కలిసి తనవంతుగా కేసీఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షుడు బొద్దుల సాయినాథ్ ఆర్థిక సహాయం అందజేశారు. దిలీప్‌ని కలిసి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్‌లో స్థానం సాధించడానికి ఆయన చేస్తున్న యాత్ర గురించి తెలుసుకొని ఆయనకి తన వంతుగా ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించి అభినందించారు. సహాయం అందించిన సాయినాథ్‌కు దిలీప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన కూని రాజుల భూమయ్య 50 అనే వ్యక్తి ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతునికి ఒక కొడుకు,ఒక కూతురు ఉందని కూతురు వివాహానికి 10 లక్షలు వరకు అప్పు చేసి పెళ్లి చేశాడని భార్యాభర్తలు కూలి పనిచేసిన అప్పులు తీరక పోవడంతో మనస్థాపానికి గురై సోమ వారం ఇంట్లో ఎవరులేని సమయంలో చున్నీతో ఉరివేసుకోని చనిపోయాడని ఎస్ఐ తెలిపారు. మృతుడు భార్య వీరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

సైదాపూర్, ప్రభాతవార్త : సైదాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సోమారపు రాజయ్య అధ్వర్యంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆకునూరు గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రమణారెడ్డికి రానున్న రోజులే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చందా శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి కాయిత రాములు, వెన్నంపల్లి సింగిల్ విండో చైర్మన్ బిల్ల వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మ్యాకల ముకుందరెడ్డి, రేగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.130 కోట్లతో రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం

- నరసింహులపల్లెలో రూ.1.30 కోట్లతో పైప్‌లైన్ పనులు పూర్తి చేశాం
- దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రభుత్వ అధికారులకు జీతాలు
- తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యానికి పెద్దపీట
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**బీర్‌పూర్,ప్రభాతవార్త :** దాదాపు రూ.130 కోట్లతో రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టామని, రోళ్లవాగు ప్రాజెక్టు పనుల్లో వంద మీటర్లు పని మాత్రమే మిగిలి ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని రోళ్లవాగు ప్రాజెక్టు పనులను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.130 కోట్లతో రోళ్లవాగు ప్రాజెక్టు పనులు చేపట్టామని, ఇంకా కొంత పని మిగిలి ఉందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును 4 సంవత్సరాలలో పూర్తి చేసి ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని, ప్రతి ప్రాజెక్టుకు అంచనా వ్యయం పెరుగుతుందని, నిర్మాణంలో ఆలస్యం సహజమని అన్నారు.

**ప్రకృతి వైపరిత్యాల వల్లనే ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం...:** నరసింహూలపల్లె రూ.1.30 కోట్లతో పైప్‌లైన్ పనులు పూర్తి చేయడం జరిగిందని, అధికారుల నిర్లక్ష్యం వల్ల కొంత ఆలస్యం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ అధికారులకు జీతాలు ఇస్తున్నామని, కరోనా వల్ల అభివృద్ధిపనులు కొంత ఆలస్యం అయిందని, అన్ని పనులు త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ పంచాయతీ వద్ద 9 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకం బీద, మధ్య తరగతి ప్రజలకి ఒక వరం అని, దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

**తెలంగాణ రాష్ట్రంలో విద్య,వైద్యానికి పెద్దపీట...:** మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జిల్లా రైతు బంధు సమితి కన్వీనర్ కోలుముల రమణ, సర్పంచ్ శిల్ప రమేష్, మండల పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ చైర్మన్ నేరెళ్ల సుమన్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్, సర్పంచులు రిక్కల ప్రభాకర్, పర్వతాపు రమేష్, చిక్రం మారుతి, బోడ సాగర్, నరేంధర్, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు ఎనుగుమట్ల హరీష్, దండిక తిరుపతి, నాయకులు కార్యకర్తలు, ప్రజలు, యూత్ పాల్గొన్నారు.

## మంత్రి గంగులను పరామర్శించిన మంత్రి కేటీఆర్



**కరీంనగర్, ప్రభాతవార్త:** రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులను రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కెటిఆర్, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, అర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, నగర మేయర్ సునిల్‌రావు, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, జడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, సుడా చైర్మన్ జీవి రామకృష్ణరావులు పరామర్శించారు. మంగళవారం కరీంనగర్‌లోని మంత్రి నివాసంలో గంగుల మల్లయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళర్పించారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల డిగ్రీ కళాశాల జగిత్యాల 2023 అడ్మిషన్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, విద్యాసాగర్‌రావు, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ జి.రవి, మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్. ఈ సందర్భంగా జనవరి 5 నుండి ఫిబ్రవరి 5 వరకు ఆన్లైన్‌లో అడ్మిషన్‌లు అందుబాటులో ఉంటాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.

# గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు ఫిర్యాదు బాక్స్‌ను ఏర్పాటు చేయాలి

- జిల్లా అంబుడ్స్‌మెన్ ఆడెపు లక్ష్మీనారాయణ



**హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలు, తమ సమస్యలను నేరుగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని, డిఆర్డీవో, కరీంనగర్ జిల్లా అంబుడ్స్‌మెన్ ఆడెపు లక్ష్మీనారాయణ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కంప్లైంట్ బ్యాక్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని గ్రామ కార్యదర్శిలకు సూచించారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. హుజూరాబాద్ మండలంలోని బొత్తలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా అంబుడ్స్‌మెన్ ఆడెపు లక్ష్మీనారాయణ సందర్శించారు. ఉపాధి కూలీల జీతభత్యాల విషయంపైనన పంచాయతీ కార్యదర్శిని, ఎపివోను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయం ముందు ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు చేయవలసిందిగా గ్రామ సచివాలయం కార్యదర్శికి ఎపివో లలితకు సూచించారు. హరితహారం నర్సరీని పరిశీలించారు. నర్సరీలోని పలు మొక్కలను, నూతన మొక్కల సంరక్షణ కేంద్రాన్ని, చెల్పూర్ క్రీడా ప్రాంగణ మైదానాన్ని సందర్శించారు. అసిస్టెంట్స్ విజిలెన్స్ అఫీసర్ వసంత, ఏపివో లలిత, బొత్తలపల్లి కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఈజిఎస్ పనులను, ఎవెన్యూప్లాంటేన్ నర్సరీలలను పరిశీలించారు.

## గోల్డ్, సిల్వర్ బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ జావిద్



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు కాల్వ శ్రీరాంపూర్‌లో నిర్వహించిన కుంగ్‌ఫు కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో ఓదెల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి 6 గోల్డ్ మెడల్స్, ఐదు సిల్వర్ మెడల్స్ బహుమతులు సాధించి ఓదెల మోడల్ స్కూల్‌కు ఎంతో పేరు తెచ్చిన విద్యార్థులను మంగళవారం ప్రిన్సిపాల్ ఎండి. జావిద్ ఉపాధ్యాయ బృందం బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# జగిత్యాల మాస్టర్ ప్లాన్ ముసాయిదా మాత్రమే

- అభ్యంతరాలకు 60 రోజులు సమయం
- ఏ ఒక్కరికి ఇబ్బందులు ఉండవు - ప్రజాభీష్టం మేరకే మాస్టర్ ప్లాన్
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల ప్రాంతంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్ ముసాయిదా మాత్రమేనని 60 రోజుల్లో అభ్యంతరాలు ఉంటే స్వీకరించి మార్పులు, చేర్పులు చేయవచ్చని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1989లో జగిత్యాల పట్టణంలో పుప్పాల ఆశాలు ఉన్న సమయంలోనే విజయపురి, గాంధీ నగర్ పరిసర ప్రాంతాలను కలిపి మాస్టర్ ప్లాన్ తయారు చేశారని, చింతకుంట కింద ప్లే, పార్క్ జోన్ ఉండేదని, విజయపురి వైపు రైల్వే జోన్ ఉండేదని, గోవింద్‌పల్లి వైపు హాస్పిటల్ జోన్ ఉండేదని అన్నారు.

**జగిత్యాల పట్టణంలో చట్టబద్ద అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం...:** పెరుగుతున్న జనాభాకి తగినట్లుగా రాష్ట్రం అంతటా మాస్టర్ ప్లాన్ ఏర్పాటుకు నిర్ణయం మాత్రమే తీసుకోవడం జరిగిందన్నారు. యావర్‌రోడ్డులో దాదాపు వెయ్యి మీటర్లు రోడ్డు వెడల్పు చేయడం జరిగిందన్నారు. నేడు ప్రజలు 100 ఫీట్‌లతో నిర్మాణం, ఢీల్లీ సంస్థ ద్వారానే సర్వే జరపడం జరిగిందన్నారు. మాస్టర్‌ప్లాన్ ఫ్లెక్సీలు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు 60 రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని ప్రతిపక్ష అసత్య మాటలు నమ్మవద్దని, ఆగం కావద్దని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల పక్షాన ఉంటామని ప్రజలకు న్యాయం చేస్తామని అన్నారు.



## సింగరేణి స్థలాల నివాసాలకు జీవో నెంబర్ 76 ద్వారా త్వరగా పట్టాలు మంజూరు చేయండి

- కలెక్టర్‌ను కోరిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ప్రాంతంలోని సింగరేణి స్థలాల్లో గత దశాబ్దాల కాలంగా నివాసాలు ఏర్పరుచుకున్న సింగరేణి కార్మికుల నివాసాలకు జీవో నెంబర్ 76 త్వరగా పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను ఎమ్మెలే చందర్ కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవో నెంబర్ 76 అమలు ద్వారా పారిశ్రామిక ప్రాంతంలోని సింగరేణి స్థలాల్లో నివాసాలకు యాజమాన్య హక్కు పొందుతున్నారని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో జీవో 76 కింద దరఖాస్తులు చేసుకున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని అన్నారు.



# తెలంగాణ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు అందజేస్తాం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వంలో నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ఇల్లు అందజేయడమే మా ప్రథమ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ టిఆర్‌నగర్‌కు చెందిన నిరుపేదలు జివో నంబర్ 58 ద్వారా ఇటీవల ధరఖాస్తు చేసుకోగా అర్హులైన 58 మంది పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇళ్ల పట్టాలను జిల్లా కేంద్రంలో సమీకృత కలెక్టర్ కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, జెడ్పి చైర్‌పర్సన్ దావా వసంతసురేష్, కలెక్టర్ జి.రవి, మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్, డిసిఎమ్ఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్ ,అదనపు కలెక్టర్‌లు బిఎస్ లత, మకరంద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిక్రియేషన్ జోన్ నుండి మా భూములు తొలగించాలి

- అండగా నిలవాలని ఎమ్మెల్సీకి తిమ్మాపూర్ గ్రామస్తుల వినతి
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
- అండగా ఉంటానని రైతులకు ఎమ్మెల్సీ హామీ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన తమ గ్రామంలోని వ్యవసాయ భూములను రిక్రియేషన్ జోన్ నుండి తొలగించేందుకు సహకరించాలని కోరుతూ మంగళవారం తిమ్మాపూర్ గ్రామస్తులు,రైతులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు.జగిత్యాల మున్సిపల్ మాస్టర్ ప్లాన్‌ను వ్యతిరేకిస్తూ తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి,తీర్మానం ప్రతిని ఎమ్మెల్సీ కి అందజేశారు.ఈ మేరకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.రైతులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.రెండు పంటలు పండే భూమిని రిక్రియేషన్ జోన్లో చేర్చడం సరికాదన్నారు.గ్రామస్తులు, రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని,వ్యవసాయ భూములను రిక్రియేషన్ జోన్ నుండి తొలగించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.తిమ్మాపూర్ గ్రామంలో 25 సర్వే నంబర్లలో సుమారు 350 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయని,పంటలు పండించే సారవంతమైన భూములను రిక్రియేషన్ జోన్ నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ మెరుగు రమ్య, ఉప సర్పంచ్ ఏలేటి మోహన్‌రెడ్డి,రైతులు గంగరాజం, వీరమల్లు రాజమల్లయ్య, ఉమేష్, శేఖర్, రాజన్ సాయి, కృష్ణ, హరీష్, మల్లయ్య, కొమరయ్య, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అభినందనలు తెలిపిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** మందమర్రిలో జరిగిన సింగరేణి స్థాయి లాన్ టెన్నిస్ పోటీలలో గెలుపొంది కోల్ ఇండియా పోటీలకు అర్హత సాధించిన క్రీడాకారులు శ్రీమాన్, బెక్కం రవి, జి.సంజీవ్‌లను, వెటరన్ పోటీల్లో గెలుపొందిన ఎస్.రమేష్, ఎ.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ రెడ్డిలను మంగళవారం ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో జిఎం ఎ.మనోహర్ అభినందనలను తెలిపారు. ఇదే స్ఫూర్తితో కోల్ ఇండియా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి కంపెనీకి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్, టిబిజికెఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్యారేమియా, హమీద్ తదితరులున్నారు.

## ఆత్మహత్య చేసుకోబోయిన తల్లి బిడ్డలను కాపాడిన ఈరవేన శ్రీనివాస్ అసలైన హీరో





**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఆత్మహత్య చేసుకోబోయిన తల్లి బిడ్డలను కాపాడిన ఈరవేన శ్రీనివాస్ అసలైన హీరో అని పలువురు అభినందిస్తూ, కొనియాడారు. గోదావరిలో దూకి ఆత్మహత్యకు యత్నించిన తల్లి, ఇద్దరు బిడ్డలను కాపాడానికి గోదావరిఖనిలో నివాసముంటూ సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని జిడికె 7ఎల్ఇపిలో పని చేస్తున్న ఈరవేన శ్రీనివాస్‌కు ఆయన పని చేసే గని ఆవరణలో మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, గ్రూప్ ఏజంట్ కె.శ్రీనివాస్ రెడ్డి, టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ సభకు ముఖ్య అతిథులుగా హాజరై ఈరవేన శ్రీనివాస్‌కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, మెనేజర్ నీలేష్ మహేంద్ర, ఫిట్ కార్యదర్శి ఎండి.ప్యారేమియా, జిఎం కమిటీ మెంబర్ ఎ.శ్రీనివాస్ రెడ్డి, తాటిరాయమల్లు, బొడ్డు రమేష్, హెడ్ ఓవర్ మెన్‌లు శ్రీధర్ రావు, కనకరాజు, సత్యనారాయణ తదితరులున్నారు. అదేవిధంగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ తన ఛాంబర్‌లో ఈరవేన శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఆయన ధైర్య, సాహసాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, టిబిజికెఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్యారేమియా, హమీద్ తదితరులున్నారు. గోదావరిలో ఓ తల్లి, తన ఇద్దరు పిల్లలతో దూకగా, అటుగా వెళ్తున్న ఈరవేన శ్రీనివాస్ దాన్ని గమనించి వెంటనే గోదావరిలో దూకి గంటన్నరకు పైగా కష్టపడి సాహసోపేతంగా ముగ్గురిని ప్రాణాలతో కాపాడిన శ్రీనివాస్ అభినందనీయుడని, సాహసవీరుడని కొనియాడారు. సింగరేణి సంస్థ జనవరి 26న కొత్తగూడెంలో ఆయనను సన్మానించాలని, నైపుణ్యంతో రక్షించిన ఇతన్ని రెస్క్యూ టీంలో సభ్యునిగా చేరాలని యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్తామని, అదేరకంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున కూడా అభినందించే విధంగా కృషి చేస్తామని టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు.

## కార్పొరేట్ సంస్థల చేతులలో భారత మీడియా

- తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు అల్లం నారాయణ
- సంక్లిష్ట స్థితిలో జర్నలిస్టు యూనియన్లు: సిఇఓ శ్రీనివాస్ రెడ్డి




**గోదావరిఖని, ప్రభాతవార్త:** కార్పొరేట్ సంస్థల చేతిల్లోకి భారత మీడియా పోయిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆందోళన చెందారు. హైదరాబాద్‌లోని పటాన్ చెరులోని ఒక గార్డెన్‌లో జరుగుతున్న ఐజెయు పదవ ప్లీనరీ సభల సందర్భంగా జరిగిన సెమినార్‌లో ఆయన భారత మీడియా ముందున్న సవాళ్లు, ఒక పరిశీలన అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని ప్రముఖ మీడియా సంస్థలు ప్రైవేట్ వ్యక్తులు, కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి పోవడం జర్నలిస్టుల ముందు ఉన్న ప్రధాన సమస్య అని అల్లం నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టులు కూడా ఈ రోజు మీడియాల వైఖరి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించే పరిస్థితులు రావడం దురదృష్టకరమైన పరిణామం అని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో ఈ రోజు కొనసాగుతున్న మీడియాలకు అనుకూలంగా జర్నలిస్టులకు ఉండాల్సిన పాత చట్టాలు కొనసాగుతున్నందున నేటి పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు రూపొందించాల్సిన ఆవశ్యకత గురించి ఆయన తెలిపారు. ప్రస్తుత తరుణంలో డిజిటల్ మీడియా ప్రభావం విపరీతగా ఉందని ఆయన అన్నారు. ఇందులో ఫేక్ న్యూస్ కూడా మీడియాలను అధిగమించి ముందు వరుసలో నిలబడే ప్రయత్నం చేస్తుందని, ఈ అంశాలను సీనియర్ జర్నలిస్టులు నిశితంగా పరిశీలించాలని కోరారు. దేశంలోని ప్రముఖ మీడియా సంస్థ ఎన్‌డిటివి లాంటి సంస్థ కూడా ప్రైవేట్, కార్పొరేట్ సంస్థ చేతిలోకి పోవడం లాంటి ఈ పరిస్థితులలో సీనియర్ జర్నలిస్టులు, విలేకరుల విశ్వసనీయత గురించి అధ్యయనం చేయావలసి వస్తుందని అన్నారు. మరోవైపు జర్నలిస్టులు వారి వారి విశ్వసనీయత పెంచుకోవాల్సిన అవసరాలను ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల విశ్వసనీయత పెంచడానికి, వారి విశ్వసనీయత కాపాడేందుకు తగిన విధంగా జర్నలిస్టు సంఘాలు అప్రమత్తం కావాలని అల్లం నారాయణ పిలుపునిచ్చారు. ఐజెయు అధ్యక్షులు వినోద్ కోహ్లీ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో ఐజెయు సెక్రటరీ జనరల్ సభానాయక్, సీనియర్ జర్నలిస్టు ఐజెయు మాజీ అధ్యక్షులు సురేష్ అఖోరి, ప్రెస్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా సభ్యులు ప్రకాష్ దూబే లాంటి ప్రముఖులు పాల్గొనగా, హెచ్ఎంటివి సీఈవో శ్రీనివాస్ రెడ్డి సదస్సుకు సమన్వయ కర్తగా వ్యవహరించారు. టియుడబ్ల్యూజె హెచ్143 ప్రధాన కార్యదర్శి మారుతి, సాగర్ వందన సమర్పణ చేశారు. ఇంకా అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జనవరి 12 జాతీయ యూత్ డే (స్వామి వివేకానంద జయంతి) సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు నిర్వహించామని పోలీసు అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశాల మేరకు జనవరి 12 జాతీయ యూత్ డే (స్వామి వివేకానంద జయంతి) ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది.క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని క్రీడలను కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికి ఆట విడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలలో వాలీబాల్,కబడ్డి లాంగ్ జంప్,షాట్ పుట్, అథెటిక్స్ 100 మీటర్స్ 800 మీటర్స్ లాంగ్ వాలీబాల్ వంటి క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. సంబంధిత పోలీస్ అధికారులు కార్యక్రమంలో పాల్గొని పాఠశాల విద్యార్థులను అభినందించడం జరిగింది.



## కరాటే ప్రతిభ పరీక్షల్లో బెల్టులు సాధించిన మెట్‌ల్లి కరాటే విద్యార్థులు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** జెకెఎఐ షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండల ప్రధాన శిక్షకుడు పి.వంశీనాయుడు ఆధ్వర్యంలో బెల్ట్ ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం మెట్‌పల్లి కూఫ్‌సింగ్ కుంట పార్క్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆల్ రౌండర్ గంగాధర్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కాగా కరాటే ఉత్తమ ప్రతిభ కనబరిచి మెరిట్ విభాగంలో గెలుపొందిన విదా ్యర్థులు ప్రథమ స్థానంలో బి.శ్రీదివ్య బంగారు పథకం, ద్వితీయ స్థానంలో ఎం.నిఖిల్ వెండి పథకం, తృతీయ స్థానంలో బి.జశ్వంత్, టి.విఘ్నేష్‌లు కాంస్య పథకాలు సాధించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఇలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరక మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులు, యువత ఆసక్తితో కరాటే విద్యను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్‌కుమార్, శివ, అరుణ్, రమేష్, సురేంధర్, ఆనంద్, జయప్రకాష్, గోపి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రను విజయవంతం చేయండి

**చందుర్తి, ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ నుండి చేపట్టబోయే హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రను విజయవంతం చేయాలని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జడ్పిటిసి నాగం కుమార్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ, టిపిసిసి పిలుపులో భాగంగా ఈ నెల 26న రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా అదే స్పూర్తితో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడా



అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర చేపట్టనున్నారని అన్నారు. డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ నేతృత్వంలో ప్రతిఒక్క కార్యకర్త సైనికుడిలా పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి నిర్వహించే పాదయాత్ర ముఖ్య ఉద్దేశం రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా దాదాపు 3700 కిలోమీటర్ల మేర అలుపెరుగని పాదయాత్ర చేసి అనేక రకాల ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టి ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వివరించి చెప్పడం అలాగే ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మభ్యపెడుతున్న వైనాన్ని కరపత్రాల ద్వారా తెలియజేయడమే హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, డిసిసి ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, అసెంబ్లీన ఇయోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, డిసిసి కార్యదర్శి భీమరాజు కనకరాజు, నాయకులు వేల్పుల దేవస్వామి, దెబ్బటి వెంకటేశం, లింగంపల్లి అశోక్, చిలుక భూమేష్, దేవుడు మల్లేశం, ఉలిసే ఆంజనేయులు, దేవరెడ్డి, తిప్పని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెస్ డైరెక్టర్‌కు సన్మానం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి సెస్ డైరెక్టర్‌గా గెలుపొందిన పొన్నాల శ్రీనివాస్‌రావును చందుర్తి గౌడ సంఘం, రజక సంఘం సభ్యులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఏఎంసి డైరెక్టర్ సిరికొండ మల్లయ్య, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ లింగాల మల్లయ్య, నాయకులు మర్రి మల్లేశం, కత్తి తిరుపతి, పులి నారాయణ, సుద్దాల నర్సయ్య, సుద్దాల బూమయ్య, పులి గంగాధర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బాలు



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సంతపూరి బాలకృష్ణారెడ్డి (బాలు) నియామకమయ్యారు. మర్రిగడ్డ గ్రామానికి చెందిన బాలు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తుండగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్‌లు మంగళవారం నియామకం పత్రాన్ని బాలుకు అందజేశారు. ఈ సందర్భంగా నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు మాట్లాడుతూ తనపై నమ్మకాన్ని ఉంచి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తనవంతు కృషిచేస్తానన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలో ఎస్సీ సాంఘీక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్బిఎస్‌కే వైద్యాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వార్డెన్ రవీంద్ర స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల తనిఖీ

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను చందుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి తిరుపతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బోధనా అభ్యాసన కృత్యాలను, ఉపాధ్యాయుల బోధనను ప్రత్యక్ష పరిశీలన ద్వారా తిలకించారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు లక్ష్మీనారాయణ ఉన్నారు.



# నల్ల బెలూన్లు విసిరి నిరసన తెలిపిన కాంగ్రెస్ యువజన నాయకుడు చుక్క శేఖర్




**తంగళపల్లి, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా అక్షరాలు నేర్చుకునే పిల్లలకు కలుషిత ఆహారం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ సర్కార్ వైఖరి మారాలని డిమాండ్ చ ఏస్తూ తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి కేటిఆర్ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ యువజన నాయకులు చుక్క శేఖర్ నల్ల బెలూన్లు విసిరి కేటిఆర్ డౌన్ డౌన్, ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2 వేల మంది పిల్లలు పురుగుల అన్నం తిని ఆసుపత్రి పాలు అయ్యారని ఆరోపించారు. అయినా ఈ సర్కార్ నియంత్రణా చర్యలు చేపట్టలేదని పేరొకన్నారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వం తీరును మార్చుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలను చందుర్తి తహసీల్దార్ అబ్దుల్ మజీద్ మంగళవారం తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇటీవల పాఠశాలకు జిల్లా కలెక్టర్ శుద్ధజల యంత్రాన్ని అందజేయగా యంత్రం పనితీరును, నీటి శుద్ధిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.

# అంజిరెడ్డిని సన్మానించిన ముస్లిం కమిటీ సభ్యులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్‌గా ఎన్నికైన అంజిరెడ్డి స్వగ్రామం మొర్రాయిపల్లెలో అదే గ్రామానికి చెందిన ముస్లిం కమిటీ సభ్యులు అంజిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆజీం మాట్లాడుతూ సెస్ డైరెక్టర్‌గా ఎన్నికైన అంజిరెడ్డి మా స్వగ్రామం వారు కావడం మాకు ఎంతో గర్వంగా ఉందని అందుకు సహకరించిన మండలంలోని విద్యుత్ వినియోగదారులకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి ముస్లిం కమిటీ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్ మహమ్మద్, రఫీ, అస్లాం, ఫయాజ్, ఖాలీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి నోటిఫికేషన్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 10 నుంచి ఫిబ్రవరి 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 7వ తరగతి నుంచి 10 తరగతి వరకు ఆయా తరగతుల్లో మిగిలిన సీట్లకు కూడా దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని పోరెండ్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మంగళవారం సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రెడ్డి త్రివేణి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని చిన్నారులకు అందించాలని సూచించారు. పిల్లలకు మంచి పోషకాహారం కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణంలో
## భక్తులు భాగస్వాములు కావాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో పురాతన దేవాలయం శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని ఆగస్టు మాసంలో జీర్ణోధారణ చేసి నూతన ఆలయం నిర్మాణం పూర్తి చేసుకుని ఈనెల అంటే జనవరి మాసం 22 ఆదివారం, 23 సోమవారం, 24 మంగళవారం పునర్ ప్రతిష్ట కార్యక్రమం, విగ్రహ, ధ్వజస్తంభ, హనుమాన్ విగ్రహ ప్రతిష్ట అనంతరం, మంగళవారం స్వామివారి కళ్యాణ మహోత్సవ మహా అన్నదాన కార్యక్రమం (బంతి భోజనాలు, అరటి ఆకులతో)నిర్వహించబడునని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కావున ఇట్టి బృహత్తర కార్యక్రమానికి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి (నిర్మాణ కార్యక్రమానికి) 10వేల రూపాయల పైన విరాళాలు ఇచ్చిన భక్తులు పేర్లు స్థిరంగా లిఖించబడతాయని తెలిపారు. విగ్రహాలు, వస్తురూపేనా సమర్పించిన భక్తుల పేర్లు కూడా లిఖించబడతాయని అన్నారు. ఇంకా స్వామివారి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిన భక్తుల పేర్లు ప్రతిష్టత వరకి పరిగణలోకి తీసుకోబడునని దాతలు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని కోరారు.

## ఘనంగా స్ఫూర్తి పురస్కారాల వేడుకలు

కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త :



స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ కరీంనగర్ ఆధ్వర్యంలో పూర్తి పురస్కారాల వేడుకలు చాలా ఘనంగా జరిగాయి స్థానిక శ్రీనివాస్ హోటల్‌లో మంగళవారం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ హాజరై మాట్లాడుతూ... స్ఫూర్తి స్వచ్ఛంధ సంస్థ మంచి కార్యక్రమాలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తున్నదని, సంస్థ అధ్యక్షులు కొండూరు జగన్మోహన్‌రావు విద్యాభిమానిగా సమాజహితైషిగా మంచి కార్యక్రమాలను చేపడుతున్నారని అభినందించారు. జీవన సాఫల్య పురస్కారం అందుకున్న చలిమెడ రాజేశ్వర్‌రావు తెలంగాణ గర్వించదగిన గొప్ప రైతు సేవకులని తాను ఎదగడమే కాకుండా పది మందికి దారి చూపించే విధంగా డైరీని నిర్వహిస్తున్నారని శ్వేత విప్లవ పితామహునిగా పేరుందిన వర్గీస్ కురియన్ స్ఫూర్తితో తెలంగాణలో పాల ఉత్పత్తిదారులకు దిశా నిర్దేశం చేస్తూ సమాజ సేవ ప్రతి రోజు రెండు లక్షల లీటర్లకు పైగా పాల ఉత్పత్తి అమ్మకాలు జరగడం ఆనందదాయకమని సంస్థ అభివృద్ధి చెందాలని రాజేశ్వరరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ప్రధాన కార్యదర్శి గిరిబాబు, రైతులు, పాల ఉత్పత్తిదారులు, కవులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## నవజాతి శిశువుల సంరక్షణపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:



ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం నవజాతి శిశువుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బలహీనమైన నవజాతి శిశువుల సంరక్షణ గుర్తించడం అదనపు ఆహారం సమయానికి మొదలుపెట్టేలా నిర్వహించుకోవడం, అతి తీవ్ర లోప పోషణ గుర్తించడం తో పాటు నివారణ అనారోగ్యంతో ఉన్న శిశువులకు పోషకాహారం అందించడంపై అవగాహన కల్పించారు. పుట్టిన శిశువులకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, తల్లిపాలు ఎలా తాగించాలి, బలహీనమైన శిశువులకు అందించాల్సిన ఆహారం, ఆరు నెలలు దాటిన పిల్లలకు ఆహారం వంటి కార్యక్రమాలపై అంగన్‌వాడీ టీచర్లు ఆశావర్కర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నర్సింగ్ రాణి, సూపర్‌వైజర్లు రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బల్మూరి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన పంజాల నారాయణ, రెడ్డిపల్లిలో శివరాత్రి లక్ష్మి, కోర్కల్ గ్రామంలో కనుకమ్ములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ బల్మూరి వెంకట్ మంగళవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నిర్వాహక అధ్యక్షులు హుస్సేన్, నేతలు జున్నుతుల మధుకర్ రెడ్డి, సుకాసి యాదగిరి, వెంకన్న, అనిల్ రెడ్డి, పైడి కుమార్, ప్రశాంత్, రంజిత్, కుమార్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్టీసి చైర్మన్

కరీంనగర్, ప్రభాతవార్త :



కరీంనగర్ బస్ స్టేషన్‌ను ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ శాసన సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని బస్సులను నడపాలని అధికారులకు ఆదేశించారు. సంక్రాంతి సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం త్రాగునీరు అందించాలని, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం బస్ స్టేషన్ వద్ద దుకాణ సముదాయాలను తనిఖీ చేశారు. ప్రయాణికుల కోసం వేచి ఉండే ప్లాట్ ఫాములను పరిశీలించారు. ప్రయాణికులను, అధికారులను బస్ స్టేషన్ వద్ద బస్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. ఆర్టీసి సంస్థను ప్రతి ఒక్కరు ఆదరించాలని ప్రయాణికులకు సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈడి కరీంనగర్ జోన్ వెంకటేశ్వర్లు, రీజినల్ మేనేజర్ కుసురుత్‌ఖాన్, డిపో మేనేజర్ మల్లయ్య, పర్సనల్ ఆఫీసర్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరణం తర్వాత కూడా మధునయ్య కళ్లు పదిలం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొమిరె(భీమరపల్లి) గ్రామ నివాసి అయిన జీడి మధునయ్య మరణించి కూడా ఆయన కళ్లు పదిలంగా ఉంచుకున్నాడు. కాగా కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఎల్‌వి. ప్రసాద్ ఐ బ్యాంక్ గాజుల సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదారాబాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు సదయ్య, స్వరూప, కూతురు రమ, రజిత, మనుమల్లు నవీన్, ప్రవీణ్, దిలీప్ లకు సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, డాక్టర్ వేణు, వాసు లు అభినందించి ధన్యవాదములు తెలిపారు.

## నేత్రదానం, అవయవదానం చేసి ఆదర్శంగా నిలవాలి

ఓదెల, ప్రభాత వార్త:



జడ్‌పిహెచ్‌ఎస్ ఓదెల పాఠశాలలో అవయవ దానం, నేత్రదానం చేసి అందరికి ఆదర్శంగా నిలవాలని, ఓదెల మండలాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అవేర్నెస్ ప్రోగ్రాం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రావణ్ కుమార్, సిహెచ్ లింగమూర్తి, ఓదెల గ్రామ వైద్యులు మేర్గు భీష్మాచారి, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, పాఠశాల ఇంచార్జీ హెచ్‌ఎం బండి శోభారాణి, పాఠశాల ఉపాధ్యాయుల తాళ్ళపల్లి శారద, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### కంటి వెలుగు కార్యక్రమం
## విజయవంతం చేయాలి

**- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు రెండో దశ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం కంటి వెలుగు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, కౌన్సిలర్లు పాతకాల రమేష్, శ్రీపతి నరేష్, డిఈ ప్రభాకర్, వావిలాల డాక్టర్ సన, జవిరియా, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సంధ్యా రాణి, హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సూపర్‌వైజర్లు రత్న కుమారి, అరుణ, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగులు సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్ సందర్శించారు.



అనంతరం హెల్త్ సిబ్బందితో మరికొన్ని రోజుల్లో ప్రారంభమయ్య కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రజలలోకి వెళ్లి కంటి వెలుగు ప్రత్యేకతలు ప్రజలకు చెబుతూ ప్రజలను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా వారిని ఉత్తేజ పర్చాలని కోరారు. అనంతరం వైద్యాధికారి వంశీకృష్ణ బదిలీ కావడంతో వారికి కొత్తగా వచ్చినటువంటి వైద్యుధికారులు శ్రీధర్, హరీశ్ డాక్టర్లను స్వాగతం పలికి శాలువాతో గ్రామస్తులు సత్కరించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు రాహుల్, వంశీకృష్ణ, శ్రీధర్, హరీశ్, ఆరోగ్య సిబ్బంది, బ్లూ బీమ్ యూత్ అధ్యక్షులు ప్రేమేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని రాజుల గ్రామంలో అక్రమ కలపను ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎఫ్ఆర్ఓ గణేష్ ముందస్తు సమాచారం మేరకు దాడి చేసి కలపను పట్టుకోవడం జరిగింది. కలప విలువ సుమారు రూ.10వేలు నుంచి రూ.20వేల వరకు ఉంటుందని తెలిపారు. ఈదాడిలో ఎఫ్ఆర్ఓ, ఫారెస్ట్ సిబ్బంది ఉన్నారు.

## బాలాజీ అనుకోడ గ్రామంలో ఎడ్ల బండ్లతో పరుగు పందాలు

### -ప్రారంభించిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :

బాలాజీ అనుకోడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఎడ్ల బండ్లతో పరుగు పందాలకు అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని



ఎమ్మెల్యే కోనేరు కోనప్ప స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సంధ్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమలూ ప్రాంతాల్లో ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. ఎడ్ల పరుగు పందెంలో మొత్తం 22 జతలు పాల్గొనగా దహెగాం మండల ఐనం గ్రామానికి చెందిన బోయిరే తులసిరాంకు మొదటి స్థానం, ఇట్యాల గ్రామానికి చెందిన భగవత్‌కు రెండవ స్థానం లభించగా వారికి 5 గ్రామాలు, 2.5 గ్రాముల బంగారం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు డుబ్బుల నానయ్య, విద్వనాథ్,జడ్పిటిసి డబ్బుల శ్రీదేవి, సర్పంచ్ రౌతు సుజాత, ఉప సర్పంచ్ భాగ్య,ఎస్ఐలు వెంకటేష్, ప్రవీణ్‌కుమార్, ఏఎస్ఐ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. కాగా నియోజకవర్గం స్థాయిలో పోటీలు నిర్వహించగా ఆయా గ్రామాల నుండి ఎడ్ల పరుగును చూసేందుకు జనం భారీ ఎత్తున తరలివచ్చారు. అక్కడ సందడిగా మారింది.

## అధ్యాత్మీక చింతనతో మానసిక ఉల్లాసం

వాంకిడి,ప్రభాతవార్త :

వాంకిడి మండలంలోని నార్లాపూర్ గ్రామంలో శ్రీ పూలాజి బాబా 9వ ధ్యాన కేంద్ర వార్షికోత్సవంలో వాంకిడి జడ్పిటిసి డాక్టర్ అజయ్‌కుమార్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మీక



చింతనతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. బాబా చూపిన ఆధ్యాత్మీకమార్గంలో మందిరాల అభివృద్ధికి తోడ్పడుతానని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబాగారి కుమారుడు కేశవరావు, స్థానిక సర్పంచ్ దుర్గం కమలాకర్ సంఘం అధ్యక్షులు బాపురావు, గౌరయ్య, భగవంతరావు, సుధాకర్, వాసు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## శాస్త్ర, సాంకేతిక రంగాలలో గిరిజన విద్యార్థులు రాణించాలి

### -సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరి విద్యార్థులు విద్యతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ లో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనను అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ గిరి విద్యార్థులు విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను చదువులో ప్రోత్సహించాలని సూచించారు. ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక తోనే నూతన ఆవిష్కరణలు తయారు చేయాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, మాజీ ఎంపీ జి. నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాన్యాంనాయక్, ఆదిమ గిరిజన సలహా మండలి అధ్యక్షులు కనక లక్కేరావు, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి, ఎంపీపీ జైవంతురావు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యాం నాయక్ కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి పెద్ద కొడుకగా పేదింటి ఆడబిడ్డకు మేనమామగా చేసే ప్రతి పని ప్రజా మెలుకొసమే అన్నారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

వాంకిడి,ప్రభాతవార్త :

మండలంలోని శివ కేశవ ఆలయంలో మంగళవారం అయ్యప్ప స్వాములు సూర్య భాస్కర్ శర్మ గురు స్వామి వారి కుమారుడు కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు. అనంతరం శబరిమలకు బయలుదేరుతున్న స్వాములకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలగతి సుచిత్,గురుస్వామి సతీష్, గురు స్వామి గణేష్, గురుస్వామి దయాకర్ స్వామి, కన్య స్వాములు మహేష్ స్వామి, శ్రీను స్వామి, ప్రకాష్ స్వామి, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.




ఆదిలాబాద్ వార్త

## టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

ఈనెల 13,14 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలోని మన్నెగూడలో నిర్వహిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు ఆడే సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం



జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మహాసభలకు సంబంధించిన గోడప్రతులను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు హాజరవుతున్నారు. కేరళ ప్రభుత్వ విఫ్, మాజీ ఆరోగ్య శాఖ మంత్రి కెకె శైలజ వక్తగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలకు ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గణేష్, నాయకులు సుకుమార్, రవీంద్రచారి, సంతోష్, నారాయణ, విఠల్, రిమా, స్వరూపరాణి, కవిత, సుజాత, సంధ్య పాల్గొన్నారు.

## టీపీయూఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బలరాం జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో టీపీయూఎస్ క్యాలెండర్‌ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా టీపీయూఎస్ అధ్యక్షులు రాథోడ్ ఉత్తమ్‌రావ్ మాట్లాడుతూ పీఆర్‌సీ కమిటీ, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన 4వ డీఏ బకాయిలను త్వరగా ప్రకటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొడం జ్యోతిరాం, ఉపాధ్యాయులు ప్రకాష్ రాథోడ్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

జైనథ్, ప్రభాతవార్త:

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఐదవ మహాసభలను విద్యావంతులు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని



టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వి అశోక్ అన్నారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం కాంప్లెక్స్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సంతోష్ మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈ శివన్న, మండల అధ్యక్షులు ఎం. మహేందర్, మండల బాధ్యులు రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషిచేయడం అభినందనీయం

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త):

జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం రౌటసంకపల్లి, తిర్యాణి మండలం గిన్నెధరి గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి కోసం కృషిచేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజన అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో స్టార్ యూనియన్ దై-ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ జిల్లాలోని రెండు గ్రామాలను అభివృద్ధి చేసేందుకు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు ఆత్రం సక్కు, సంస్థ ప్రతినిధులతో కలిసి మండల ప్రజా పరిషత్ సభ్యులు, సర్పంచ్‌లు, మండల సమాఖ్య సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టార్ యూనియన్ దై-ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ వారు 25 లక్షల రూపాయలను రెండు గ్రామాలలో విద్య, వైద్యం, జీవ పరిమాణాలపై ఖర్చు చేసి అభివృద్ధికి సహకరించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రౌటసంకపల్లి, గిన్నెధరి చారిత్రాత్మక గ్రామాలని, వీటిని అభివృద్ధి పథంలో ముందుంచి దేశంలోనే గుర్తింపు తీసుకువచ్చే విధంగా కృషిచేస్తామని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, స్టార్ యూనియన్ దై-ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్ర, సీనియర్ మేనేజర్ అభినవ్, ఆసిఫాబాద్, తిర్యాణి మండల ప్రజా పరిషత్ సభ్యులు మల్లికార్జున్, శ్రీదేవి, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,



మహిళా సమాఖ్య సభ్యులు, ఐకేపి సిబ్బంది, సంబంధితశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త):

ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం జిల్లా కేంద్రంలోని బాబాపూర్ శివారులో నిర్మిస్తున్న 340 పడకల ప్రభుత్వ సుపత్రి పనులను జూన్ మాసంలోపు పూర్తిచేసే విధంగా సంబంధిత



అధికారులు, గుత్తేదారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం 39 కోట్ల 65 లక్షల రూపాయల వ్యయంతో 340 పడకల మూడు అంతస్తుల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాలో వైద్య కళాశాల అనుమతి మంజూరైన వెంటనే ఈ ఆసుపత్రి ఆవరణలో నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాగజ్‌నగర్‌టౌన్,(ప్రభాతవార్త):

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 35 మందిని పరీక్షించగా అందులో 10 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్‌లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతీ మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కంటి శుక్లాలు ఉన్న వారు. కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ హరీష్‌బాబు తెలిపారు.



## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**- ముదిరాజ్ మహాసభ నేతల విజ్ఞప్తి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, (ప్రభాతవార్త):



నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని పీచర గ్రామంలో ఇటీవల విద్యుత్ ప్రమాదం వలన ఒకరు, జిల్లా జైలు అధికారుల నిర్లక్ష్యం వల్ల మరొకరు చనిపోయారని వీరిరువురి కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సలెంధర్ శివయ్య ముదిరాజ్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మణచాంద మండలంలోని పీచర గ్రామానికి వెళ్లి చేపలు పట్టేందుకు వెళ్లి విద్యుత్‌షాక్‌తో మరణించిన సురేష్ కుటుంబంతో పాటు జిల్లా జైలు అధికారుల నిర్లక్ష్యం వల్ల మరణించిన సతీష్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని ఆర్థికసహాయం అందజేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 6 నుంచి ఏప్రిల్ నెలాఖరు వరకు మత్స్యశాఖ సహకార సంఘాల్లో సభ్యత్వాల కోసం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ పేజ్ రెండో విడత కార్యక్రమంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ముదిరాజ్ బిడ్డ చేపలు పట్టేందుకు వీలుగా లైసెన్సులు పొందడంతో పాటుసహకార సంఘాలను ఏర్పాటు చేసుకునేందుకు మత్స్యశాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాతర్ల హరీష్ ముదిరాజ్, ముదిరాజ్ గ్రామ పెద్దలు బొర్రన్న, చిన్నయ్య, శ్రీకాంత్, కమలాధర్, నరేంధర్, రాకేష్, లక్ష్మణ్, ప్రవీణ్, ఖానాపూర్‌కు చెందిన కీర్తి రవీంధర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

## కౌన్సిలింగ్ జాబితా విడుదల

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త):

నేషనల్ హెల్త్ మిషన్ కింద కాంట్రాక్ట్/ఒప్పంద ప్రాతిపదికన పలు పోస్టులకు (నోటిఫికేషన్ నెంబర్ (19/2022)) సంబంధించి 1:1 నిష్పత్తిలో అభ్యర్థుల కౌన్సిలింగ్ జాబితా విడుదల చేసినట్లు ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధికారిక పోర్టల్‌లో పొందపర్చినట్లు పేర్కొన్నారు. ఈ పోస్టులకు సంబంధించిన కౌన్సిలింగ్ ఈనెల 12న నిజ ధృవ పత్రాలతో సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## ఉచిత కంటి శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్,(ప్రభాతవార్త):



కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషాలిటి ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మి-చంద్రయ్య మెమోరియల్స్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు, బీజేపి కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో మొత్తం 24 మంది హాజరు కాగా వారిలో 9 మందికి శస్త్రచికిత్సలు అవసరమని ఈ సందర్భంగా లయన్ డాక్టర్ కొత్తపల్లి అనిత తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్యపడవద్దని, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని ఆయన తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం ప్రతీ మంగళవారం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వసి, గోపి పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌ల నిరసన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, (ప్రభాతవార్త):

గ్రామపంచాయతీలకు నిధులు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని నర్సాపూర్(జి) మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లు మంగళవారం నిరసన చేపట్టి బహిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు



మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు అప్పులు చేసి నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా పనులకు సరైన బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఎన్ఆర్ఈజీఎస్, ఎఫ్ఎఫ్సీ, ఎస్ఎఫ్సీ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో ఆయా గ్రామాల సర్పంచ్‌లు రాంరెడ్డి, చిన్న మహేష్, సిరిపెల్లి దత్తు, సురేష్, ఫాతిమా, రజిని, అశ్విని తదితరులు ఉన్నారు

## ట్రాక్టర్ డ్రైవర్,యజమానిపై కేసు నమోదు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, (ప్రభాతవార్త):

రోడ్లపై ఇష్టారీతిన కేజీవీల్స్ అమర్చిన ట్రాక్టర్లను నడిపితే కేసులు నమోదు చేస్తామని, సదరు ట్రాక్టర్‌లను జప్తు చేయడం జరుగుతుందని నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల ఎస్సై గంగాధర్ అన్నారు. దిలావర్‌పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన సదరు ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై కేజీవీల్ ట్రాక్టర్‌ను రోడ్డుపై నడిపించినందుకు గాను కేసు నమోదుచేసి ట్రాక్టర్ జప్తు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఇకపై ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయాసాలకు ఓర్చి ప్రజలకు మెరుగైన ప్రయాణం కోసం ఏర్పాటు చేసిన రోడ్లను ఇష్టారీతిన కేజీవీల్స్ అమర్చిన ట్రాక్టర్లను నడ పుతూ రోడ్లను ధ్వంసం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# కంటి వెలుగును విజయవంతం చేయాలి

## - మున్సిపల్ చైర్మెన్ జి.ఈశ్వర్

*నిర్మల్, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలను దూరం చేసే లక్ష్యంతో జనవరి 18 నుంచి నిర్వహించే రెండో దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మెన్ జి.ఈశ్వర్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో కంటి వెలుగు కార్యక్రమంపై అధికారులు, కౌన్సిల్ సభ్యులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బందితో మంగళవారం మున్సిపల్ చైర్మెన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.



రాష్ట్రమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సూచనలు,సలహాలు తీసుకఉంటూ నిర్మల్ పట్టణ వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. చాలా మంది కంటి సమస్యతో బాధపడుతున్నారని, వారికి ఉచితంగా చికిత్స అందించేందుకు ప్రభుత్వం కంటి వెలుగు పథకం అమలు చేస్తుందన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మేలుచేసే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ అరిగెల సంపత్, డిఎం అండ్‌హెచ్‌వో రాజేంధర్, కంటివెలుగు పీవో శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, ఎంఎ మతిన్, సూపర్‌వైజర్ రమణ, రాములు, కౌన్సిల్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థికి అభినందనలు

*ముధోల్, ప్రభాతవార్త :*



తెలంగాణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 10వ తరగతి జిల్లాస్థాయి సాంఘీకశాస్త్రం టాలెంట్ టెస్ట్‌లో బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయం పాఠశాల విద్యార్థి డబ్ల్యూ. వామన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బాబురావు తెలిపారు. ఈసందర్భంగా నిర్వాహకుల చేతులమీదుగా మెడల్, ప్రశంసాపత్రం, ప్రైజ్‌మనీ అందుకున్నారు. ఎంపికైన విద్యార్థి ఈనెల 19వ తేది హైదరాబాద్‌లో జరిగే టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈవిద్యార్థికి ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా అధ్యక్షుడు విజయ్ ఎమ్మెవార్, ఎలక్ట్రానిక్ మీడియా పీఆర్‌వో రామేశ్వర్ పింప్లే, ధావురాజు , అవధూత్, ఉపాధ్యాయులు శరత్ గైక్వాడ్, సాంఘీకశాస్త్రం, ఉపాధ్యాయులు కిషన్, రాజేశ్వర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వైజ్ఞానిక ప్రదర్శన

*నిర్మల్‌రూరల్, ప్రభాతవార్త :*

నిర్మల్ రూరల్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల సేయింట్ థామస్ పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన



రఎండవ రోజు మంగళవారం కొనసాగింది. ఈ ప్రదర్శనలను తిలకించేందుకు జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. బుధవారం నిర్వహించే ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీంధర్‌రెడ్డి తెలిపారు.

# రక్షణ ఎల్లవేళలా ముఖ్యం

*నస్పూర్, ప్రభాతవార్త:*

రక్షణ ఎల్లవేళలా ముఖ్యమని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, సేఫ్టీ జీఎం (కార్పోరేట్ )గురువయ్య, బెల్లంపల్లి రీజియన్ జీఎం జాన్ ఆనంద్‌లు తెలిపారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి 1గనిలో 3సీం 3ఎస్ డిస్ట్రిక్‌లో స్టివింగ్ ప్రదేశాలను పరిశీలించి ఉద్యోగులతో మాట్లాడుతూ, ఉద్యోగులందరూ ఎల్లవేళలా రక్షణపై అవగహన కలిగి ఉండి రక్షణ సూత్రాలు పాటిస్తూ, సేఫ్టి మేనేజ్‌మెంట్ ప్రొసీజర్స్‌ను అనుసరిస్తూ ఉండాలని, సూపర్‌వైజర్లు సూచించిన విధంగా పనులు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, ఏరియా రక్షణాధికారి గోషిక మల్లేష్, ఏజెంట్ గోపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# 11న మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం

*నస్పూర్,ప్రభాతవార్త*

ఈ నెల 11న నస్పూర్ కాలనీ ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 10 గంటలకు మున్నూరు కాపు సంక్షేమ సంఘం మంచిర్యాల,నస్పూర్ కోల్‌బెల్ట్ స్థాయి సర్వసభ్య ఆత్మీయ సమేన్మళనం జరుగుతుందని మున్నూరు కాపు సంఘం నస్పూర్ మండల అధ్యక్షుడు బండారి సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి బి.రాజేశం, యూత్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘం 2023 క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశానికి ఎంఎల్‌సి దండే విఠల్, రామగుండం ఎంఎల్‌ఏ కోరుకంటి చందర్, మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, జిల్లా అధ్యక్షుడు నల్ల శంకర్, నస్పూర్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్‌లు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘం సమావేశానికి మంచిర్యాల జిల్లా కోల్‌బెల్ట్ మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని తాళ్ళపల్లి, తీగల్‌పహాడ్, సింగాపూర్, శ్రీరాంపూర్ ఏరియాలోని గ్రామాల సభ్యులు, మున్నూరు కాపులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అలవెన్స్‌లపై ఆదాయపు పన్నును యాజమాన్యమే చెల్లించాలి

*నస్పూర్,ప్రభాతవార్త:*



అలవెన్స్‌లపై ఆదాయప పన్నును యాజమాన్యమే చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. మంగళవారం ఏరియాలోని ఆర్కే 7గనిపై జరిగిన గెట్ మీటింగ్‌లో మాట్లాడుతూ 11వ వేతన సవరణలతో ఫస్ట్ క్యాటగిరిలో ఉన్న కార్మికుడికి 7000 వరకు సీనియర్ కార్మికుడికి 15వెల నుండి 20 వేల వరకు ఉంటుందన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ అవగహన రహిత్యంతో కార్మికులను ఆదాయపన్ను తప్పుదొవ పట్టిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సారయ్య, వీరభద్రయ్య, రవిందర్ రెడ్డి, మల్లేష్, రాజేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్ర ముగింపు కార్యకర్తల సమావేశం

*లక్షెట్టిపేట,ప్రభాతవార్త:*



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటిలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహం ఆవరణలో దండేపల్లి, లకెట్టిపేట మండలాలకు చెందిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశాన్ని ఏకం చేసేందుకు అన్ని వర్గాల సమైక్యత కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర జనవరి 26న కాశ్మీర్‌లో పార్టీ జెండాను ఎగురవేసి ముగి ంచనున్నారు. ఎముకలు కొరికే చలిలో యావత్ భారతవనిని కులాలు మతాల పేరుతో విచ్చిన్నం చేయాలని చూసే వారి చేతిలో నుండి భారత్‌ను విడిపించాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ ఈ యాత్ర చేశారని తెలిపారు.

# నిర్మల్ వార్త



# కాలనీల్లో ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

## - మున్సిపల్ చైర్మెన్ జి.ఈశ్వర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ పట్టణంలోని వార్డుల్లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ జి.ఈశ్వర్ అన్నారు. మంగళవారం రోజు ఆయన వార్డునెంబర్ 15 ఆదర్శనగర్ ప్రాంతంలో మురికి నీటి నాళాలు, రోడ్డు సమస్య ఉందని స్థానిక కౌన్సిలర్ నామెడ రమ్య విజయ్ మున్సిపల్ చైర్మెన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మెన్ జి.ఈశ్వర్ ఆ ప్రాంతంలో పర్యటించి కాలనీ అంతటా తిరుగుతూ నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా మురికి నీటి నాళాలు, రోడ్డు సమస్య గురించి చెప్పడం జరిగింది. రాష్ట్రమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో పట్టణంలోని 42 వార్డుల్లో ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు.

# మస్కాపూర్ చెరువులో మొసలి కలకలం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలోని చెరువులో మొసలి కలకలం రేపింది.గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాల పక్కనేగల చెరువులో ఈ మొసలి కనిపించడం అందరిని భయ భ్రాంతులకు గురిచేస్తుంది. పాఠశాలకు ఈచెరువు ఆనుకుని ఉండడంతో పిల్లలు, ఉపాధ్యాయులు, స్థానికులు, రోడ్డుపక్కనుంచి వెళ్లే ప్రయా ణీకులు చెరువులో తిరుగుతున్న మొసలితో భయభ్రాంతులకు గురవుతున్నామని పలువురు పేర్కొన్నారు. వెంటనే మొసలిని అటవీశాఖ అధికారులు పట్టుకుని జనావాసాలు లేని జలాశయంలోకి వదిలిపెట్టాలని స్థానికులు కోరుతున్నారు. ధికారులు స్పందించాలని గ్రామస్థులు పేర్కొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మంగళవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బాసరకు చెందిన శివతోపాటు మరో వ్యక్తికి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ముధోల్ ఎస్సై తిరుపతి, పోలీసు సిబ్బంది వెంటనే స్పందించి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.





# పసికందుకు ప్లేట్లెట్స్ దానం చేసిన గుండా విజయ్ కుమార్ ఆర్య

### -జన్మదినం సందర్భంగా ప్లేట్లెట్ చెకప్‌కి అయ్యే ఖర్చు 10500రూపాయాలు భరించిన చకినారపు అనిల్



మంచిర్యాల,ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని మాత శివు ఆసుపత్రి యందు ప్లేట్లెట్లు దానం చేసిన యోగా గురువు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పేషెంట్‌కు ప్లేట్లెట్స్ తగ్గి అత్యవసర పరిస్థితిలో ఉన్నదని తెలిసిన వెంటనే స్పందించి కోటపల్లి వైస్ ఎంపిపి శ్రీనివాస్ రావు, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటి జిల్లా వైస్ చైర్మన్ చందురి మహెందర్ సమాయంతో ఓం అస్టోత్తర యోగా ఫీట్ గురుజీ గుండా విజయ్‌కుమార్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రక్త నిధి కేంద్రంలో ప్లేట్లెట్స్(ఎస్‌డిపి)దానం చేశారు. ఆసంపల్లి శాంతి రేఖ వారిది పేద కుటుంబం ప్లేట్లెట్స్(ఎస్‌డిపి) కొనుక్కునే స్తోమత లేని కారణంగా కోటపల్లి ఎక్స్.ఆంధ్ర జ్యోతి రిపోర్టర్, నక్షత్ర ఇంజనీరింగ్ అధినేత శ్రీ చకినారపు అనిల్ కుమార్ వారి జన్మ దినం సందర్భంగా ప్లేట్లెట్స్ (ఎస్‌డిపి)కి అయ్యే ఖర్చు 10,500రూను విరాళాంగా అందజేశారు. తల్లి ఆసంపెల్లి శాంతి రేఖ, తండ్రి ఆసంపల్లి సతీష్ ప్లేట్లెట్స్ (ఎస్‌డిపి) 10,500రూ ఇచ్చిన దాత లకు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటికి హృదయపూర్వక ధన్య వాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ చందూరి మహేందర్, మల్యాల చారిటబుల్ ట్రస్ట్ మల్యాల శ్రీపతి రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడిని విధుల్లో నుండి శాశ్వతంగా తొలగించాలి

### డిమాండ్ చేసిన చిగురుమామిడి మండల బీజేపీ పార్టీ

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలను లైంగిక వేధింపులకు గురిచేసిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎండీ ఖలీలుద్దీన్‌ను సస్పెండ్ చేయడంతో బాటు శాశ్వతంగా విధుల నుండి కూడా తొలగించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మినారాయణ మంగళవారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, లైంగికంగా వేధించడం ఉపాధ్యాయ వృత్తికే కళంకం అని, పాఠశాలలపై జిల్లా, మండల ఉన్నత అధికారుల నిరంతర తనిఖీలు, పర్యవేక్షణ ఉండాలని, మండలంలో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా విద్యాశాఖ తగు జగ్రత్తలు వహించాలని లేనిచో విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ ఉద్యమమం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పైడిపెల్లి శ్రీనివాస్, పోలోజు సంతోష్, జిల్లా నాయకులు పొన్నం శ్రీనివాస్, నాయకులు శ్యామకూర శేఖర్, సిద్దెంకి అనిల్, జూపాక రాకేష్, ముత్యాల సాయి, సందెవేని నగేష్, నాగార్జున, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### - డీఈవో అశోక్

మేళ్ళచెరువు జనవరి 10 ప్రభాతవార్త



స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలను, హరిజనవాడ పాఠశాలను జిల్లా విదా ్యధికారి డిఈవో అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లా డుతూ మన ఊరు, మన బడి పథకంలో ఉన్న అన్ని పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈనెల 20వ తేది వరకు మనఊరు, మనబడి పాఠశాలల అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయా లని కోరారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పందళ్లపల్లి శంకరరెడ్డి, ఎంఈవో సైదానాయక్‌తోపాటు ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళ మృతి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 10 ప్రభాతవార్త



పట్టణంలోని 15వ వార్డుకు చెందిన జాడ రోజమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ మంగళ వారం మృతి చెందారు. ఈ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ కోట నర్సింహా రావు, కెఎల్.ఎన్.రావు, కోటాహరి బాబులు మౌనం పాటిస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి యోహాన్, దగ్గుపాటి బాబూరావు, కోలపూడి ఏసురత్న ం, దగ్గుపాటి సతీష్, రాజారత్నం, అశోక్, చందు, సామ్యేల్, అంజయ ్య, సుశీల, కర్నమ్మ, కవిత,మమత ,సుం దరమ్మ, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యనారాయణస్వామి వ్రతాలు

నేరేడుచర్లటౌన్ జనవరి 10 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో సోమవారం మల్లేశ్వరస్వామి, సత ్యనారాయణస్వామి విగ్రహాలను ప్రతిష్టించి నెలరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం సామూహిక సత ్యనారాయణస్వామి వ్రతాలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయ పూజారి మోదుగు శ్రీనివాసాచారు ్యలు ఆధ్వర్యంలో ప్రత్యే క అభిషేకాలు, కుంకుమార ్చనలు నిర్వహించగా అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార ్యక్రమంలో ఆలయ కమిటి చైర ్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చినవెంకటరెడ్డి, కోశాధికారి నా గండ్ల శ్రీధర్, ఉపాధ్యక్షులు కర్రి సూరిబాబు, కొణతం కృష్ణారెడ్డి తదితరులు

కోరుట్ల వార్త

## పోలీస్ నియామకాల అవకతవకలపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

మంచిర్యాల,ప్రభాతవార్త:

మంచిర్యాల జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, మాజి ఎమ్మెల్సీ ఎఐసీసీ



సభ్యులు ప్రేమ్‌సాగర్ రావు ఆదేశాల మేరకు ఈ రోజు మంచిర్యాల ఐబి చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోలీస్ నియామకాల అవకతవకలపై మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతిశ్రీ కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శివసేన రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల సంపత్ రెడ్డి, మంచిర్యాల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సల్ల మహేష్, మంచిర్యాల యూత్ కాంగ్రెస్ అసెంబ్లి జనరల్ సెక్రటరీ రంగు అజయ్ గౌడ్, జనరల్ సెక్రటరీ సాయి ఠాగూర్, మంచిర్యాల పట్టణ యూత్ అధ్యక్షులు షేర్ పవన్, లక్షెట్టిపేట మండల యూత్ అధ్యక్షులు అంకతి శ్రీనివాస్, నస్పూర్ పట్టణ అధ్యక్షులు నరిగె నరేష్, యూత్ నాయకులు, మంచిర్యాల కాంగ్రెస్ నాయకులు, నస్పూర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

లక్షెట్టిపేట్ట,ప్రభాతవార్త:



లక్షెట్టిపేట మున్సిపాలిటి పరిధి ఊత్కుర్ శివారులోని సర్వేనంబర్ 375లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఆక్రమణదారుల ఆగడాలను అరికట్టి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తూముల శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వే నంబర్ 375లోని ఆరు ఎకరాల్లో ఎన్జీవోలకు గతంలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తే ఎవరు అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకోలేదన్నారు. ఈ స్థలాల్లో పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని తమ పార్టీ పోరాటం చేస్తు ఉంటే కొందరు ఆక్రమణదారులు స్థలాలను ఆక్రమిస్తున్నారని చెప్పారు. వారి ఆగడాలకు అడ్డుపడితే మీడియాలో అసత్య కథనాలు రాయిస్తూ భౌతిక దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. అంతకు ముందుగా స్థానిక ఊత్కుర్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లాల్ కుమార్, దొండ ప్రభాకర్, మల్లన్న,జ్యోతి, రత్నం, తిరుపతి, శ్రీనివాస్, శంకర్ సత్యం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు ఆర్టీసి బస్సు నడిపించాలి

నేరేడుచర్లరూరల్ జనవరి 10 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసి బస్సును నడిపించాలని ఆయా గ్రామాల సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు కోరుతునా ్నరు. గతంలో జాన్‌పహాడ్, గుండెబోయినగూడెం, బొత్తలపాలెం, పెంచికల్‌దిన ్న, కల్లూరు, మేడారం తదితర గ్రామాలకు ఆర్టీసి బస్సులు నడిపించేవారు. మిర్యాలగూడ ఆర్టీసి డిపో బస్సులు నడిపించడం బంద్ చేసింది. దీనవలన ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్రవిద్యుత్‌శాఖమంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిలు జోక్యం చేసుకొని సూర్యపేట, మిర్యాలగూడ, కోదాడ ఆర్టీసి డిపోల వారు గ్రామీణ ప్రాంతాలకు బస్సులు నడిపినట్లయితే విద్యార్థులకు, ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్నాం







- మంత్రి కేటీఆర్

**తంగళపల్లి, ప్రభాతవార్త :** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ అన్నారు. తంగళపల్లి మండల కేంద్రంలో కొండా లక్ష్మణ బాపూజీ విగ్రహావిష్కరణ చేసిన అనంతరం నూతనంగా నిర్మించిన మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్సీ ఎల్.రమణ, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి మంత్రి కేటిఆర్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు మన ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను కార్యక్రమాలను చేపడుతుందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని ఆనాటి ప్రభుత్వం జలదృశ్యములో ఎక్కడ అవమానపరిచిందో, అదే చోట మన ప్రభుత్వం బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించి గౌరవించుకోవడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం చేనేత దినోత్సవం రోజున బాపూజీ పేరు మీద చేనేత కళాకారులకు 25 వేల చొప్పున 50 మంది కళాకారులకు పురస్కారాలు ఇస్తునా ్నమన్నారు.

# వెరీ గుడ్.. కీప్ ఇట్ అప్

- ప్లే స్కూల్, కిచెన్ గార్డెన్ చాలా బాగుంది
- జిల్లా కలెక్టర్, అంగన్వాడీ సిబ్బందికి మంత్రి కేటిఆర్ కితాబు





**వేములవాడ, ప్రభాతవార్త:** కొదురుపాక మోడల్ అంగన్వాడీ కేంద్రంలోని ప్లే స్కూల్, కిచెన్ గార్డెన్ చాలా బాగుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి మంత్రి కేటిఆర్ కితాబునిచ్చారు. మంగళవారం కొదురుపాక మోడల్ అంగన్వాడీ కేంద్రాన్ని ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రంలో వివిధ యాక్టివిటీ మెటీరియల్‌ని, ప్లే స్కూల్ మెటిరియల్‌ను మంత్రి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్లే స్కూల్, కిచెన్ గార్డెన్ చాలా చక్కగా ఉందని, వెరీ గుడ్..కీప్ ఇట్ అప్ అంటూ సంక్షేమశాఖ అధికారులు, అంగన్వాడీ సిబ్బందికి, ప్లే స్కూల్, కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపిని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి మంత్రి అభినందనలు తెలిపారు. కేంద్రం ఆవరణలో కిచెన్ గార్డెన్‌లో పండిస్తున్న క్యాబేజీ, టమాటా, గోంగూర, వంకాయ మొక్కజొన్న, ఆకుకూరలు, మిరప, గోరుచిక్కుడు లాంటి కూరగాయల మొక్కల్ని చూసి మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

# వ్యూహాత్మకంగా ఆలోచించడం, ఆత్మ విశ్వాసంతో విధులు నిర్వహించే వీలు కలుగుతుంది

- డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మోబిలైజేషన్ శిక్షణ ద్వారా సిబ్బందికి వ్యూహాత్మకంగా ఆలోచించడం, ఆత్మ విశ్వాసంతో విధులు నిర్వర్తించే వీలు కలుగుతుందని డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ అన్నారు. రామగుండం కమీషనరేట్ సాయుధ దళ పోలీసుల సమీకరణ కవాతు కమీషనరేట్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ హాజరై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోబిలైజేషన్ ప్రతి సంవత్సరం లాగే ఈ సారి కూడా సాయుధ దళ పోలీసులకు ఈ పరేడ్‌ను రెండు వారాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇందులో భాకంగా పలు రకాల డ్రిల్స్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శరీర దారుఢ్యం, చురుకు దనం ఉండేందుకు, నేటి సమాజంలో జరుగుతున్న అనేక రకాల నేరాలను నియంత్రించడానికి, విధులలో అప్రమత్తతకై ఆయుధాల పరిజ్ఞానం, పెరేడ్ శిక్షణ, యోగా, వ్యాయామం, ఫైరింగ్ లాంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ రోజూ కొత్త విషయాలను తెలుసుకుంటూ అప్డేట్ కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎసిపి ఎఆర్ రామగుండం సుందర్ రావు, ఆర్ఐలు మధూకర్, శ్రీధర్, విష్ణు ప్రసాద్, ఆర్ఎస్ఐలు రాజేష్, ప్రవీణ్, అనిల్, విశ్వజా, శ్రావణి, అమీదా బేగం, ఎఆర్ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

# పరిశీలనాత్మక ధోరణి పెంపొందించాలనే లక్ష్యంతో సంచార విజ్ఞాన గణిత ప్రయోగశాలల ఏర్పాటు

- డిఇఓ మాధవి




**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులో శాస్త్రీయ అభిరుచిని, పరిశీలనాత్మక ధోరణి పెంపొందించాలని ప్రధాన లక్ష్యంతో సంచార విజ్ఞాన గణిత ప్రయోగశాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమాన్‌పూర్‌లో సంచార విజ్ఞాన గణిత ప్రయోగ శాల ద్వారా విద్యార్థులకు పలు ప్రయోగాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఇఓ మాధవి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్‌కు పునాది ఏర్పరుచుకోవాలని తెలిపారు. ప్రతీ రోజూ సబ్జెక్ట్ వారీగా టైం టేబుల్ తయారు చేసుకొని చదివి 10 జిపిఎ సాధించాలని సూచించారు. ఈ సంచార విజ్ఞాన గణిత ప్రయోగశాల నిర్వహణను ఆర్‌పిలు వి.మల్లేశ్వర్ రావు, జి.తస్యనారాయణ, కె.సుమన్, రవీందర్, రాజయ్య, ఎం.శ్రీనివాస్, జి.రాజేశ్వర్ రావు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం పడాల సతీష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్‌ని కలిసిన డిఐజి రమేష్ నాయుడు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల జోన్ నూతన డిఐజిగా పదవి బాధ్యతలు స్వీకరించిన రమేష్ నాయుడు మంగళవారం మంత్రి కేటిఆర్‌ని మర్యాపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాం అందజేశారు. మంత్రి కేటిఆర్ డిఐజికి శుభాంకాక్షలు తెలిపారు.

# దళిత బంధు యూనిట్‌లను పరిశీలించిన ట్రైనీ సహాయ కలెక్టర్



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామంలో మంగళవారం మొదటి విడత దళిత బంధు ద్వారా మంజూరై నడుస్తున్న దుకాణాలను శిక్షణ సహాయక కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులతో పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఆయన వెంట మండల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాస్, మండల పరిషత్ అధికారి ప్రభాకర్, సర్పంచ్ బండ సుజాత, కిషన్ రెడ్డి, ఎంపిటిసి మూల రజిత పుల్లారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కేటాయించాలని మంత్రి కేటీఆర్‌ను కోరిన ఎమ్మెల్యే దాసరి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి కెటిఆర్‌ను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేసి నిధులు కేటాయించాలని కోరారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పదవ తరగతి విద్యార్థులకు సాయంకాలపు ప్రత్యేక తరగతుల్లో అల్పాహారం అందించుటకు జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు సమకూర్చాలని టిటియు జిల్లా అధ్యక్షులు ఎడమల జితేంధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరాంకుశం శ్రీదీప్, రాష్ట్ర బాధ్యులు గాదె శ్రీనివాస్, నసీమహమ్మద్, జిల్లా బాధ్యులు కరుణకుమార్, మండలోజు రవీంధర్ పాల్గొన్నారు.

